

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 3 డిసెంబర్ 2025

పేజీలు 13


మిర్చి రైతులను ముంచేసిన

## దిత్వా తుఫాన్

### కుదేలు పడ్డ రైతులు..

సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల కేంద్రంలో ని ఉగ్గు మూడి, మత కా మూడి, మంగళం పాడు గ్రామాల్లోని రైతులు సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో మిర్చి సాగు చేస్తున్నారు. గత రెండు సంవత్సరాలగా మిర్చి రైతులకు గిట్టుబాటు ధరలు లేక మట్టి పాలు చేశారు. దీంతో అప్పులు మాత్రం అలా నే ఉండి పోయాయి. కనీసం ఈ ఏడాది అయిన వేసిన మిర్చి పంట చేలికి వస్తుంది. అన్న ఆశ రైతుల్లో కనిపించింది. అయితే గత 4 రోజులుగా దిత్వా తుఫాన్‌తో కురుస్తున్న భారీ వర్షాలకు మిర్చి మిగతా 2లో..









5లో

ఎర్రమట్టిపల్లిలో

## పడకేసిన పారిశుద్ధ్యం..

రోడ్లపై పారుతున్న మురుగునీరు | జ్వరాల బారిన గ్రామ ప్రజలు

//పెనుమూరు, మేజర్‌న్యూస్//

పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. ప్రజారోగ్యం ప్రశ్నార్ధకంగా మారింది. చినుకు రాలితే రోడ్లు చిత్తవుతున్నాయి. మురుగు నీళ్లతో గ్రామాలు కన్నీళ్లు పెడుతున్నాయి. ప్రజా ప్రతినిధుల పర్యటనలప్పుడు గుప్పెడు బ్లీచింగ్ చల్లి గుడ్ అని పించుకుంటున్నారు. ఏటా కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నా పల్లె రాత మారడంలేదు. అదే వృథ.. అవే సమస్యలు. ఇప్పుడైనా ఉన్నతాధికారులు దృష్టి పెడితే గాని పరిష్కారమయ్యే పరిస్థితి లేదని పెనుమూరు మండలం ఎర్ర మట్టి పల్లి గ్రామస్తులు వాపోతున్నారు.



## శభాష్.. శేఖరన్నా..

నిర్విరామంగా సేవా కార్యక్రమాలు..

కష్టకాలంలో కళత్తూరు భాధితులకు చేయూత

నిరామయ సేవలకు పునాధి వేస్తున్న

వేలూరు సర్పంచ్ శేఖర్

వివరాలు 5లో..



రూ.పదికోట్ల విలువైన భూమి

## దర్జాగా కబ్జా..!

- డీకేటీ, కాలువ పరంబోకు భూములలో అక్రమ నిర్మాణాలు
- పంచాయతీ రోడ్డుకు గేటు ఏర్పాటు
- పొలాల రైతులకు రోడ్డు లేకుండా నిర్బంధం
- అధికారులకు ఫిర్యాదు – పట్టించుకోని వైనం

4లో..

ఉరేసుకుని మహిళా టీచర్

## ఆత్మహత్య

8లో





అనుమతులు లేని లేఅవుట్లను

## క్రమబద్ధీకరించుకోవాలి

పిఎంకె ఉడా చైర్మన్ డా. సురేష్ బాబు

వివరాలు 8లో

## మిర్చి రైతులను ముంచేసిన దిత్వా తుఫాన్

మొదటిపేజీ తరువాయి

పంటకు ప్రారంభం లోనే తుఫాన్ ప్రభావం వల్ల రైతుల ఆశలను ఆవిరి చేసింది. మిర్చి రైతుల కంట్లో నీరు తెప్పించిన దిత్వా తుఫాన్. మిర్చి వేసిన 20 రోజులకే నీటి పాలు కావడం రైతులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఇప్పటికే ఎకరాకి 25 వేలు చొప్పున పెట్టుబడి పెట్టి ఉన్నారు. గత 3 రోజులు గా కురుస్తున్న వర్షం వేరు మంగళ వారం కురిసిన వర్షంతో మిర్చి పొలాలు నీటితో మునిగి పోయి ఎవరి పొలం ఎక్కడా అన్నది గుర్తు పట్ట లేని నీటిలో పొలాలు ఉన్నాయి. ఇదే వర్షం కురిస్తే రైతులకు చిప్పే గతి అని మిర్చి రైతులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



కార్వేటినగరం (మేజర్ న్యూస్): కార్వేటి నగ రంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగా రమ్మ ఆల యంలో కార్తీక్ నెల రెం డవ మంగళ వారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కార్వేటినగరం (మేజర్ న్యూస్): కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామి వారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషే కించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శం చుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వీ, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.



## అన్నదాతకు లబ్ధి చేకూర్చేందుకే 'రైతన్నా మీకోసం'



కుప్పం, మేజర్‌న్యూస్: అన్నదాతకు లబ్ధి చేకూర్చేందుకే రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ అచెక్కునత్తం మణి అన్నారు.కుప్పం మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీలో చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో స్థానిక రైతు సేవా కేంద్రం వద్ద రైతన్నా మీకోసం అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు చేస్తున్న పథకాలు గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాంబశివమ్, కడ పొలిటికల్ సభ్యులు రామచంద్ర, కార్పొరేషన్ డైరెక్టర్ లు చెక్కునత్తం మణి, శరవణ, మండల యువత అధ్యక్షులు కనక రాజు, బీరప్ప, మునిరత్నం, బాలు, అగ్రికల్చర్ ఆఫీసర్ పయాజ్ భాష,కోదండరామయ్య ధికారులు, పల్లవి, వి ఆర్ ఓ మహేష్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డి ఆర్.సి.మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే డా.నెలవల



సూళ్లూరుపేట మేజర్‌న్యూస్

తిరుపతి జిల్లా సూళ్లూరు పేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, మంత్రుల సమావేశంలో పాల్గొన్న అధికారుల సమావేశంలో కావచ్చు లేదా అసంబ్లీ సమావేశాలలో కూడ నియోజిక వర్గం సమస్య ల పైనే పోరాటం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగు తున్నారు. ఇందులో భాగంగా మంగళ వారం తిరుపతి లో జరిగిన మంత్రి అనగాని సత్య ప్రసాద్ అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి కమిటి డీఆర్ సి. సమావేశంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయ శ్రీ 6 కీలకమైన అంశాలను, ప్రజలకు అత్యవసర సమస్యలను మంత్రికి, అధికారుల దృష్టికి తీసుకు పోవడ జరిగింది. ఇందులో ప్రధానంగా నియోజి క వర్గంలో ని గ్రామీణ ప్రాంతాల రోడ్లు మరా మత్తు లు చేపట్టాలని, పేదలకు ఇంటిస్థలాలు కేటా ఇంపు, పై 'అధికారులు తక్షణమే చర్యల తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండ పరిశ్రమల నుండి నియోజక వర్గానికి సహకారం లేదని ప్రస్తావించారు. 17 నెలలుగా పరిశ్రమ ల యాజమాన్యం నుండి సి.యస్.ఆర్. స్థానిక లకు ఉద్యోగ అవకాశాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. వరసగా వస్తున్న తుఫాన్ల ప్రభావంతో రోడ్లు పరిస్థితి అధ్వానంగా ఉన్నాయని అధికారులు అత్యవసర మరా మత్తుల జాబితాలో చేర్చ తక్షణమే పనులను ప్రారంబించాలని కోరారు.

## దిత్వ తుఫాన్ ప్రభావంతో ఎడతెరపిగా కురుస్తున్న వర్షాలు

తడ, మేజర్ న్యూస్ : మండలంలో గత ఐదు రోజులుగా ద్విత్య తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి ఈ వర్షాల ప్రభావంతో మండలంలోని లోతట్టు ప్రాంతాలు దిబ్బంధమయ్యాయి రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో పంచాయతీ అధికారులు కార్మికులు రోడ్లపై నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు కొన్ని గ్రామాలలో నదులు, కాలువలలో నీరు భారీగా ప్రవహిస్తున్నడంతో ఆయా ప్రాంతాల సచివాలయం సిబ్బంది మండల అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు దగ్గరుండి వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు తడ మండలంలో పాముల కాలువ, కరిపేటి కాలవ లో వర్షపు నీరు భారీగా ప్రవహిస్తునడంతో సమీప ప్రాంతంలోని గ్రామాలలోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.





## గంజాయి స్వాదీనం.. ఇద్దరు అరెస్టు



పెద్దపంజాణి, మేజర్ న్యూస్: పెద్ద పంజాణి మండలం,రామాపురం గ్రామ సమీపంలోని బసాపురం క్రాస్ వద్ద గంజాయి కలిగిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట చేసినట్లు పెద్దపంజాణి పోలీసులు తెలిపారు. పంజాణి తాహసిల్దార్ హనుమంతు, ప్రొఫెషన్ ఎస్సై మారెప్ప, సిబ్బందితో చిత్తూరు జిల్లా తుషార్ దూడి వారి ఆదేశాలతో పలమనేరు ఎస్డిపిఓ డేగల ప్రభాకర్ సూచనల మేరకు మంగళవారం పెద్దపంజాణి మండలం శంకర్రాయలపేట గ్రామానికి చెందిన అజీజ్ సాబ్ కుమారుడు షేక్ మస్తాన్(57), పుంగనూరు టౌన్,భగత్ సింగ్ కాలని కి చెందిన శివ భార్య శ్యామల (30) లను పెద్దపంజాణి మండలం బసాపురం క్రాస్ వద్ద అదుపులోకి తీసుకొని వారి నుండి మొత్తం సుమారు 2కేజీ 100 గ్రాముల గంజాయి ని స్వాదీనపరచుకొని వారిని అరెస్ట్ చేసారు. ముద్దాయి శ్యామల గంజాయిని విజయవాడ రైల్వే స్టేషన్లో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద కొని తెచ్చి, మరొక ముద్దాయి షేక్ మస్తాన్ తో కలసి అధిక మొత్తానికి విక్రయిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. దీని పై పలమనేరు రూరల్ సీఐ పరుశురాముడు పంజాణి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబరు 149/2025 గా కేసు నమోదు చేసి, ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరచారు.

## ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



కుప్పం,మేజర్ న్యూస్: ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నయుడు చంద్రన్న గృహాలకు ఇంటి పట్టాలను మంజూరు చేసినట్లు కడ పొలిటికల్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం కుప్పం మండల పరిధిలోని మల్లనూరు గ్రామంలో చంద్రన్న హౌసింగ్ పట్టాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సొంత ఇల్లు నిర్మించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలతో పాటు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై )' పథకం ద్వారా రూ. 2,50,000 ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకానికి అర్హులైన వారు తమ వివరాలను గ్రామ/మున్సిపల్ వార్డు సచివాలయములలో మీ వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, మాజీ ఎంపీపీ సాంబశివం, కడ నెంబర్ రామచంద్రన్, కూటమి నేతలు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### దిత్వా తుఫాన్ నేపధ్యంలో సూళ్లూరుపేట

## తహసిల్దార్ సుడిగాలి పర్యటన



సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయి గుం డం ప్రభావంతో తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పరిస ర ప్రాంతాల్లో కురు స్తున్న నేపధ్యంలో సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలోని సాయి నగర్ గిరిజన కాలనితో పాటులో తట్టు ప్రాంతాలలో మంగళ వారం సూళ్లూరుపేట తహసిల్దార్ పెల్లూరు గోపి నాథ్ రెడ్డి పర్యటించారు.ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ దిత్వా తుఫాన్ ప్రభావం మరో రెండు రోజుల పాటు ఉంటుందని దీని ప్రభావంతో భారీ వర్షాలు, గాలులు వీచే ప్రమాదం ఉందని కాబట్టి పట్టణ, గ్రామీణ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదైన అత్యవసర పరిస్థి లలో తప్పా బయటకు పోవాలని తెలిపారు.కురుస్తున్న వర్షాలకు చెరువులు, కాలువలు, నదులు నిండు కుండలా ఉన్నాయని జరగ బోయే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని మీ పిల్లలను జాగ్రత పరచు కావాలని తెలియ జేశారు.

### వైభవంగా వాటర్ వర్క్స్ వార్డులో

## గంగమ్మ జాతర

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం వాటర్ వర్క్స్ కాలనీలో గంగమ్మ జాతర జరిగినది. ఈ జాతరలో అమ్మవారికి విశేషంగా పొంగలి పెట్టి , అమ్మవారి పసుపు కుంకుమ అర్చన చేసి ,అధిక సంఖ్యలో మహిళ భక్తులకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెయ్యి మందికి పసుపు, కుంకుమ, గాజులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశేషంగా మహిళలు, ప్రజలు అమ్మవారికి మొక్కలు తీర్చుకున్నారు.



# ఐక్యతతో వర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలి

**గీత దాటితే వేటు తప్పదు...జాగ్రత్త సుమా...!**
**బోధనేతర సిబ్బందికి వీసీ హెచ్చరిక**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీయూ అభివృద్ధికి బోధనేతర సిబ్బంది ఐకమత్యంగా బాధ్యతగా కృషి చేయాలని, గీత దాటితే వేటు తప్పదని వీసీ టాటా నర్సింగరావు హెచ్చరించారు. వర్సిటీ శ్రీనివాస ఆడిటోరియం వేదికగా మంగళవారం బోధనేతర సిబ్బందితో ఆయన సమావేశమై పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ వర్సిటీలో పనిచేస్తున్న బోధననేతర సిబ్బంది విధులకు సకాలంలో హాజరుకావాలని, నిబ్బద్ధతో బాధ్యత తమ విధులను నిర్వహించాలని సూచించారు. వర్సిటీలో ఇంజనీరింగ్, కంప్యూటర్ సెంటర్, స్టోర్, ఆరోగ్య కేంద్రం వంటి విభాగాలు అత్యవసర సేవలందిస్తున్నాయన్నారు. ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలని, ఫైళ్లను సకాలంలో అందించాలని, నూతన కోర్సులు, సిలబస్ వంటి వాటి సమాచారం బోధనేతర సిబ్బంది చొరవతో వేగంగా ముందుకు సాగుతుందని తెలిపారు. తాను వ్యక్తిపై అధికారిగా కాకుండా, స్నేహపూర్వకంగా ఉంటానని అందరూ అదే విధంగా పరస్పర సహకారంతో విశ్వవిద్యాలయాన్ని ప్రగతిపథంలో నడిపించాలని కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో



బోధనేతర సిబ్బంది పనితీరుపై వస్తున్న విమర్శలను, ఫిర్యాదులను చక్కదిద్దుకోవాలని, సెక్షన్ లో ఒక ఉద్యోగి సెలవు పెడితే సంబంధిత సీటు పని ఆగిపోకూడదన్నారు. సర్టిఫికెట్ల కోసం వచ్చే విద్యార్థులకు సరైన సమయంలో వారి సర్టిఫికెట్లు అందించాలని కోరారు. విశ్వవిద్యాలయం పనితీరుపై బురదజల్లే ప్రయత్నాలను మన ఉద్యోగులు తిప్పికొట్టాలని, నిబద్ధతతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ రిజిస్ట్రార్ చంద్రయ్య, డీన్లు, రెగ్యులర్ బోధనేతర సిబ్బంది, టైమ్ స్కేల్ సిబ్బంది, ఎన్ఎంఆర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వర్సిటీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయండి




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీయూ లోని అన్ని విభాగాలలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎన్ఆర్పీఎస్ అనుబంధ సంఘాలు నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎస్వీయూ వీసీ నర్సింగరావు, రిజిస్టర్ భూపతి నాయుడును కలసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్సిటీలో అన్ని విభాగాలల్లో ప్రమోషన్ల, నియామకాలల్లో పక్కా ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చేయాలని కోరారు. మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన ప్రొఫెసర్లకు సమూచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ, జాతీయ నాయకులు నరేంద్ర బాబు మాదిగ, తిరుపతి జిల్లా అధ్యక్షులు ధనుంజయలు మాదిగ, రాష్ట్ర నాయకులు గోపి మాదిగ, రామకృష్ణ మాదిగ, డాక్టర్ కిషోర్ మాదిగ, డాక్టర్ మధు మాదిగ, ఆదిశేషయ్య మాదిగ, ఏఈ సుబ్రహ్మణ్యం, నాయకులు ఎర్రా పాల్గొన్నారు.



స్వచ్ఛమైన, పచ్చదనంతో నిండిన గ్రామాల దిశగా

# ఇది ఒక గొప్ప అడుగు

**సుమారు రూ75 లక్షలతో 22 విద్యుత్ ఆటోలు పంపిణీ**
**పిఎంకె ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు**



**కుప్పం, మేజర్ న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర - పరిశుభ్ర రామకుప్పమే లక్ష్యంగా స్వచ్ఛమైన, పచ్చదనంతో నిండిన గ్రామాల దిశగా ఇది ఒక గొప్ప అడుగు అని పిఎంకె ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో రామకుప్పం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు సుమారు రూ 75 లక్షల విలువైన 22 విద్యుత్ ఆటోలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. ఈ విద్యుత్ ఆటోలతో.. గ్రామాల్లో పరిశుభ్రత మరింత మెరుగవుతుందని, పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని, పచ్చదనానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందన్నారు. స్వచ్ఛమైన, పచ్చదనంతో నిండిన గ్రామాల దిశగా ఇది ఒక గొప్ప అడుగు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటరమణ, మాజీ జెడ్పీటీసీ మునుస్వామి, ఎంపీపీ గుర్రప్ప మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు ఆహ్వానం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రాపురం మండలంలోని సొరకాయల పాల్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న సాంఘిక శాస్త్ర సబ్జెక్టు తాత్కాలికంగా బోధనకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యా శాఖ అధికారులు మార్కొండయ్య నాయుడు, జయవేలు తెలిపారు. మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర సబ్జెక్ట్ బోధన చేయటానికి అర్హులైన అభ్యర్థులు ఈనెల 4వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులను ఎంఈఓ కార్యాలయానికి అందించాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు గౌరవ భృతి నెలకు రూ. 12,500 చెల్లించనున్నట్లు చెప్పారు. వీరు ఈనెల 8వ తేదీ నుంచి వచ్చే ఏడాది మే నెల 7వ తేదీ వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 8523889992, ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## అన్వేషణ్ లో ఎస్పీడబ్ల్యూ విద్యార్థినుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీయూ సాంస్కృతిక డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అన్వేషణ్-2025 కార్యక్రమంలో పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు సొంతం చేసుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థినులను ప్రిన్సిపల్ డాక్టర్ టీ నారాయణమ్మ, డాక్టర్ సి. భువనేశ్వరి దేవి మంగళవారం తన ఛాంబర్ లో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులు మానస గీత, ప్రేమేంద్రిక, దీపిక్ రాజ్, కుసుమలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ కల్చరల్ కోర్డినేటర్ డాక్టర్ వివేక్, అధ్యాపకులు పాల్గొన్నారు.



## రేపు వెటర్నరీ కలశాలలో జాతీయ సదస్సు




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వి వెటర్నరీ కళాశాలలోని యూజీ, పీజీ విద్యార్థులకు పరిశోధన నూతన ఆవిష్కరణల పశువుల ఆరోగ్యం ఉత్పాదనపై ప్రభావం అనే అంశం మీద రెండు రోజులు పాటు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు చైర్మన్, కార్యనిర్వహణ అధికారి డాఎం పి. జగపతి రామయ్య తెలిపారు. పశువైద్యులకు వారు చదువుకునే రోజులలోనే వివిధ అంశాలపై అవగాహన కల్పించడానికి, వారి ఆలోచనలను ఇతరులతో చర్చించి మరింత మెరుగు పరుచుకోవడానికి ఈ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ జాతీయ సదస్సుకు 8 రాష్ట్రాల నుంచి 120 మంది విద్యార్థిని విద్యార్థు లు పాల్గొని వారి పరిశోధన పత్రలుపై చర్చిస్తారన్నారు. ఈ సదస్సుకు ప్రకాష్ ఫుడ్స్ ఫీడ్ మిల్ డా. డి.వి.ఆర్.ప్రకాష్ రావు, వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జె.వి.రమణ, ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో డా. బి.రాంబాబు నాయక్, కో-ఆర్గనైజింగ్ సెక్రెటరీలు డా.సుధీర్, డా.మురళీధర్, డా.చైతన్య కుమార్, డా.రాజా పాల్గొన్నారు.

## గ్రామాల్లోనూ ఇంటింటికి చెత్త సేకరణ

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేపట్టేందుకు ఎలక్ట్రిక్ ఆటోలను ప్రతి పంచాయతీకి అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం రూరల్ మండలానికి సంబంధించిన 19 ఎలక్ట్రిక్ ఆటోలను ఎమ్మెల్సీ పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. చెత్త సేకరణ విషయంలో పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వహించకూడదని, అదే సమయంలో ప్రజలు సైతం తమ ఇళ్ల వద్దకు వచ్చే వాహనాల్లో చెత్త వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జగనన్న లేఔట్‌లు రద్దు చేయండి

**ఆ ప్రాంతంలో పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయించాలి**
**శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్**. తిరుపతి కలెక్టరేట్ విసి హాల్ లో తిరుపతి జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించే జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ చేయడాన్ని తాము సమర్థిస్తున్నామని ఈ అంశంలో తిరుపతి జిల్లా శాసన సభ్యులకు అవగాహన కల్పిస్తే తిరుపతి జిల్లా ప్రజలకు అవగాహన కలిగి అవకాశం ఉంటుందన్నారు. రేణిగుంట మండలం మొత్తాన్ని తిరుపతి గ్రేటర్ పరిధిలో కలపాలన్నారు. ఇందుకు సంబందించి మారిటోరియమ్ పీరియడ్ 10 సంవత్సరాలు ఉండేలా చూసి పన్నులు పడకుండా చూడాలన్నారు. ఈ విషయంపై ప్రతి గ్రామం నుండి 5 మంది గ్రామస్తులను తీసుకువచ్చి చర్చిస్తామన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం గ్రామీణ ప్రాంతాల్లో జగనన్న లే అవుట్ లను రద్దు చేసి అక్కడ నిర్మాణాలు జరగకుండా చేయాలన్నారు. ఆ జగనన్న లేఔట్ లో నిరుపేదలకు 3 సెంట్లు స్థలాన్ని ఇవ్వాలన్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి సంధర్భంగా తొండమనాడు నుండి



శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వరకు రోడ్డును నిర్మించాలన్నారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో పోలీస్ స్టేషన్ లను అప్ గ్రేడ్ చేయాలన్నారు. శ్రీకాళహస్తి పట్టణం నకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని కోరారు.

# రూ.పది కోట్ల విలువైన భూమి దర్జాగా కబ్జా

**- డీకేటీ, కాలువ పరంబోకు భూములలో అక్రమ నిర్మాణాలు**
**- పంచాయతీ రోడ్డుకు గేటు ఏర్పాటు**
**- పోలాల రైతులకు రోడ్డు లేకుండా నిర్బంధం**
**- అధికారులకు ఫిర్యాదు - పట్టించుకోని వైనం**



రోజురోజుకు భూములకు విలువ పెరిగిపోతుండడంతో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో ఆక్రమించుకుంటూ, అడిగితే దౌర్జన్యం చేస్తూ, రాజకీయ, ఆర్థిక, అధికార బలంతో కోట్లాది రూపాయల విలువైన భూములను కొల్లగొడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదే తరుణంలో చంద్రగిరి పట్టణానికి కూతవేటు దూరములో ఉన్న తొండవాడ సమీపంలో డీకేటి, కాలవ పరంబోకు భూములను ఆక్రమించుకొని నిర్మాణాలు చేస్తున్న అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన భూములను కొల్లగొడుతున్న కనీసం పట్టించుకునే నాధుడు లేదని పట్టణవాసులు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

**వివరాల్లోకి వెళ్ళగా....**

చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీ చంద్రగిరి లెక్క దాఖల 34, 37 సర్వే నెంబర్లలో కాలువ పరుంబోకు, ప్రభుత్వ భూమి 1.6 ఎకరాలు ఓ వైద్యుడు, ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు, అక్రమ నిర్మాణాలు చేశారు. ఈ భూమి విలువ దాదాపు పది కోట్ల రూపాయల వరకు ఉంటుందని పట్టణవాసులు తెలుపుతున్నారు. తమకు అధికార బలంతో తమ పొలం పక్కనే ప్రభుత్వ భూమి ఉండడంతో కబ్జా చేసిన ఎవరు పట్టించుకోవడం లేదు. ఆ వైద్యుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ, సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నాడని పలువురు పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ తుడా అప్రూవల్ ప్లాట్లు విక్రయిస్తూ ప్రభుత్వానికి అప్పగించిన పంచాయితీ రోడ్డుకు గేటు ఏర్పాటు చేసి ఆ రోడ్డు గుండా ఎవరు వెళ్లకూడదని చుట్టుపక్కల పొలాల రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. చుట్టుపక్కల పొలాల రైతులు తమకు దారి వదలాలని వేడుకున్న పట్టించుకోవడం లేదు. అందినంత ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని రైతులకు దారి కూడా వదలకుండా గేటు పెట్టి వేధిస్తున్నాడని పలువురు రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా దీనిపై కోర్టుకు వెళ్లి ఈ భూమిలో ఎవరూ ప్రవేశించకూడదని లేదా కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చారు. ఈ భూమిలో ఎవరు ప్రవేశించకూడదంటే ఆక్రమణదారుడు కూడా ప్రవేశించకూడదని కోర్టు చెప్పిన, తాను మాత్రం కోర్టు ఆదేశాలనే ధిక్కరిస్తూ దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. దీనిపై పంచాయతీ అధికారులు ప్రభుత్వ భూమి ఉన్నచోట పరిశీలన చేసి ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని ఆ డాక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలపడంతో తాత్కాలికంగా ఆ డాక్టర్ నిర్మాణాలు ఆపారు. దీనిపై రైతులు చంద్రగిరి తాసిల్దార్ కు, ఎంపీడీవో కు, పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు.

**తాసిల్దార్ వివరణ:** చంద్రగిరి లెక్కదాకల 34, 37 సర్వే నెంబర్లలో 1.60 ఎకరాల భూమి కబ్జాకు గురి కావడంతో తాసిల్దార్ శివరామ సుబ్బయ్యను మీడియా మిత్రులు వివరణ అడగగా తాము ఎవరు ఆ స్థలం లోకి వెళ్ళకూడదని స్టే ఆర్డర్ తెచ్చారని, ఆ భూమి ప్రభుత్వానికి చెందినదని మేము కోర్టుకు వెళుతున్నామని తెలిపారు. పంచాయతీ అధికారులకు సర్వహక్కులు ఉన్నాయని అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాల్సింది వారేనని తాసిల్దార్ వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అయితే సహించేది లేదని, కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ రద్దుచేసి ప్రభుత్వ భూమిని కాపాడతామని ఆయన వెల్లడించారు.

**- చంద్రగిరి, మేజర్‌న్యూస్**







## గంజాయి పట్టివేత

**పిచ్చాటూరు మేజర్‌న్యూస్:** ఎస్సై వెంకటేష్ ముందస్తు సమాచారంతో ఎంతో చాకచక్యంగా గంజాయి తరలిస్తున్న మహిళను ఆమెతో పాటు ఉన్న యువకుడ్ని అరెస్టు చేసి 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విచారణ లో భాగంగా ఆ ఇద్దరూ అనకాపల్లి నుండి పిచ్చటూరు మండలం మీదుగా చెన్నైకి అక్రమ గంజాయిని తరలిస్తూ పట్టుబడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆక్రమ రవాణా మార్గాలను గుర్తించి చర్యలను మరింత కఠినతరం చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన జనసేన నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** జనసేనా పార్టీ రాష్ట్ర ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ కళ్యాణ శ్రీనివాస్ నీ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైనందుకు మంగళవారం కేంద్ర పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ఇంచార్జి సిరివేలు చిన్నా రాయల్, నియోజకవర్గ నాయకులు కోలా సోమశేఖర్ పుంగనూరు పి ఎ సి ఎస్ ఛైర్మెన్ పగడాల రమణ , రొంపిచర్ల ఏఎంసి డైరెక్టర్ రెడ్డీ శివ రాయల్, మంజునాథ్ మర్యాదపూర్వకను కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణకు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి

**తిరుపతి, మేజర్ న్యూస్ :** వచ్చే ఏడాది జనవరి 3 వ తేదీ తేదీ తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ సమీపంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు బీసీ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లో మంత్రి సత్యప్రసాద్ ను బీసీ సంఘర్షణ సమితి నేతలు కలసి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. అందుకు ఆయన సమ్మతించి హాజరవుతున్నట్లు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, బీసీ సంఘర్షణ సమితి నేతలు శాఖ ప్రభాకర్ కట్టమంచి చంద్రబాబు యాదవ్ బీవీ కేశవులు, విడగొట్టి రమణ విజయలక్ష్మిలు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.



## కారుతో సహా తొమ్మిది ఎర్రచందనం దుంగలు స్వాధీనం



**యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్:** కారుతో సహా తొమ్మిది ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు భాకరాపేట రేంజ్ అటవీక్షేత్రాధికారి ఎన్.వెంకటరమణ తెలిపారు. తిరుపతి జిల్లా అటవీశాఖాధికారి వి.సాయిబాబా ఆదేశాల మేరకు ఉస్తికాయల పెంట, యల్లమంద సమీప ప్రాంతాల వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన స్మగ్లర్లు ఎర్రచందనం దుంగలు అక్రమంగా తరలిస్తున్నారని అందిన రహస్య సమాచారం మేరకు వెంటనే అప్రమత్తమై సిబ్బందితో కలిసి భారకపేట - తలకోన రోడ్డు నందు తవ్వవాండ్ల పల్లి అంజేయస్వామి గుడి దగ్గర వాహనాలను తనిఖీ చేస్తుండగా కారును ఆపగా కారులో నుంచి కొందరు పారిపోయారని అన్నారు. చుట్టుపక్కల చీకటిగా ఉండటంతో వెతికిన ముద్దాయిలు పట్టుపడలేదన్నారు. దీంతో కారును అదుపులోకి తీసుకొని పరిశీలించగా 9 ఎర్రచందన దుంగలు ఉన్నాయని అన్నారు. కారును, 9 ఎర్రచందన దుంగలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎర్రచందనం బరువు 250 కిలోలు ఉంటుందని, కారుతో సహా ఎర్రచందనం విలువ రూ.12 లక్షలు చేస్తుందని అన్నారు. ఈ దాడిలో ఎఫ్.బి.ఓ లు వై.రాజేష్ కుమార్, ఎం.సదాశివయ్య, డ్రైవర్ హెచ్. శంకర్, ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా నాటిన రాతి కుసాలు, కంచె

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని డీఎం పురం పంచాయతీ పరిధిలో ఉన్న కరవాటికండిగ గ్రామానికి గత 50 సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేకపోగా పొలాల మీద వెళ్లేవారు. అయితే 2014 సంవత్సరంలో రైతులు గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు కలిసి జిల్లా పరిషత్ నిధులతో రోడ్డుకు మట్టి రోడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ తులసి అన్నారు. అప్పటి ఎంపీడీవో శ్రీనివాస ప్రసాద్ సమక్షంలో రోడ్డు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుత కరవాటి కండిగ రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించి నెల క్రితం రోడ్డులో గుంతలు మట్టి పోసి చదును చేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ముని చంద్రయ్య, బాలాజీ ,ముని చంద్ర, మాధవ అనే రైతులు రోడ్డు కు అడ్డంగా రాతి కుసాలు నాటి చుట్టూ ఇనుప కమ్మీలతో ఎవరు వెళ్లకుండా అడ్డంగా నాటడం జరిగింది. దీంతో ఆ గ్రామానికి చెందిన విద్యార్థులు వ్యాపారస్తులు రైతులు ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఇదేవిధంగా చేయడంతో సర్పంచ్ జిల్లా కలెక్టర్కు మరియు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. వారు స్పందించి అప్పుడు తొలగించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న రెవిన్యూ అధికారులు అక్కడికి వెళ్లి మంగళవారం సర్వే నిర్వహించడం జరిగింది. అక్కడున్న రైతులు రాతి కుసాలు తొలగించకపోవడంతో గ్రామస్తులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు స్పందించి రాతి కూసాలను తొలగించి గ్రామస్థులకు సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





# ఎర్రమట్టి పల్లి గ్రామంలో...
# పడకేసిన పారిశుధ్యం



మొదటిపేజీ తరువాయి....



ఎర్రమట్టి పల్లి గ్రామంలో పడకేసిన పారిశుద్ధంగత మూడు రోజులుగా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల గ్రామంలో ఎటు చూసినా మురికి కాలువలు నుండి రహదారులపై ప్రకటిస్తూ ఉన్నాయి. దీనికి తోడు గ్రామంలో పారిశుద్ధ లోపం లోపించడంతో దోమలు ఈగల బారిన పడి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇదే కాకుండా గ్రామంలో సుమారు 10 మంకి పైగా జ్వరాలతో మంచాల బారిన పడుతున్నారు. ఈ హరిజనవాడ గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించడంతో గ్రామంలోని పలువురు అనారోగ్యం పాలవుతున్నారు. విషజ్వరాల బారిన పడి ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులకు వెళుతున్నారు. ఒక ఇంట్లో ఒకరి నుంచి ఇంకొకరికి ఈ జ్వరం రావడంతో భయాందోళనకు గురవుతున్నారు. ఆయా గ్రామాల్లో పారిశుధ్యం లోపించడంతో మురుగునీరు నిల్వ ఏర్పడి దోమలకు నివాసాలుగా మారాయి. పారిశుధ్య చర్యలు తీసుకోవాటంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారు. గతంలో మురుగునీరు ఉన్నచోట బ్లీచింగ్ చల్లేవారు. ప్రస్తుతం అలాంటి చర్యలు కనబడడం లేదు. గ్రాముల ఏర్పాటు చేసిన త్రాగునీటి ట్యాంకులు కొళాయిల వద్ద మురికి కుంటలుగా ఏర్పడ్డాయి. దీంతో త్రాగునీరు కూడా కలుషితమైఉంటేందని భయాందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రో రోజుకు ఒపి సంఖ్య గణనీయంగా పెరిగిం. ఆస్పత్రి బారిన పడుతున్న రోగులకు తరచూ ఒళ్ళు నొప్పులు, తలనొప్పి, జ్వరంతో బాధపడుతున్నారు. మారుమూల ప్రాంతాల్లోనే పల్లె ప్రజల గ్రామాలలో అధికారులు పారిశుధ్య పనులు నిర్లక్ష్యం వల్ల, వైద్యాధికారుల పర్యటనలు, వైద్య శిబిరాలు నిర్వహించకపోవడంతోనే రోగాల బారిన పడుతున్నమన్నారు, ప్రజలకు అనారోగ్య బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తల అవగాహనసమావేశంనిర్వహించకపోవడంతోనే ప్రజలు అనారోగ్యం పాడిన పడుతున్నారని వాపోతున్నారు. ఈ తరుణంలో ఆయా గ్రామాల్లో హెల్త్ సిబ్బంది తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు ఆవేర్నెస్ ప్రోగ్రాములు పెట్టకపోతే ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లే రోగుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉం. ఇప్పటికైనా మండల అధికారులు స్పంంచి ఎర్రమట్టి పల్లి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి

**– ఆపదలో ఉన్న మహిళలకు అండగా**

**ఉచిత ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలు ఎవరైనా సరే సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించవచ్చునని జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ ప్రాంగణం నందు సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ ఆపదలో ఉన్న సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సఖి వన్ స్టాప్ సెంటర్ ను తిరుపతి గవర్నమెంట్ మెటర్నరీ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిందని, ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా సరే వన్ స్టాప్ సెంటర్ ని ఆశ్రయించవచ్చన్నారు. మహిళలకు ఉమెన్ హెల్ప్ లైన్ 181 కూడా ఉచితంగా కలదని తెలిపారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ నందు మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్, లీగల్లేడు, పోలీసు సహాయము, వైద్య సహాయము షెల్టర్ కూడా ఇవ్వబడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్ళూరుపేట ఎంఎల్ఏ లు ఆరణి శ్రీనివాసులు, నెలవల విజయశ్రీ, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్, బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిఆర్ఓ నరసింహులు, ఐసిడిఎస్ పిడి వసంత బాయి, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్సీ

**– డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం,మేజర్ న్యూస్:** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు.పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని అన్నారు. నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో కుప్పం నియోజకవర్గంలోని 86 మందికి రూ.68.60 లక్షలు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు.అన్ని రంగాలను అభివృద్ధి చేయడంలో టీడీపీ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. పేదవాడి వైద్య ఖర్చుకు సాయం అందించేందుకు ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఓవైపు అభివృద్ధి.. సంక్షేమ పథకాలను అందిస్తున్న ఆయన రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని కంచల శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, కడప్ నెంబర్ రాజకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్, సింగల్ విండో చైర్మన్ కృష్ణమూర్తి, కౌన్సిలర్ జిమ్ దాము,మాజీ ఎంపీపీ సాంబశివం, నియోజకవర్గ యువత అధ్యక్షుడు ప్రశాంత్, క్లస్టర్ ఇంచార్జ్ వేడి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అకడమిక్ ఇన్స్ స్టక్టర్లు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి అర్బన్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో అకడమిక్ ఇన్స్ స్టక్టర్లు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ బాలాజీ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 5వ తేదీలోపు తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. తాత్కాలిక ప్రాతిపధిక చెపట్టే ఈ ఉద్యోగం వచ్చే ఏడాది మే 7వ తేదీవరకు కొనసాగుతుందని, స్కూల్ అసిస్టెంట్కు నెలకు రూ.12వేలు, ఎస్ఓటీకి నెలకు రూ.10వేల గౌరవ వేతనం అందిస్తామని తెలియజేశారు. అర్బన్ మండల పరిధిలో బేరి వీధిలోని ఎమ్పీహెచ్ఐ పాఠశాలల్లో ఇంగ్లీషు, ఎంసీయూపీఎస్ యూహెచ్ వాడలోని పాఠశాలల్లో ఇంగ్లీషు, పీకే వీధిలోని ఎమ్సీహెచ్ఎస్ పాఠశాలలో పీఎస్ సబ్జెక్టు, నెహ్రూ వీధిలోని ఉర్దూ ఎమ్సీహెచ్ఎస్ పాఠశాలల్లో ఇంగ్లీషు, అదే పాఠశాలల్లో పీస్, సోషల్ సైన్స్ లో పనిచేయాల్సి ఉంటుదని తెలిపారు.

## శభాష్... శేఖరన్నా
## నిరామయంగా సేవా కార్యక్రమాలు

**కష్టకాలంలో కళత్తూరు భాధితులకు చేయూత**

**నిరామయ సేవలకు పునాధి వేస్తున్న వేలూరు సర్పంచ్ శేఖర్**

**కేవీబీపురం మేజర్ న్యూస్:** కష్టాల్లో ఉన్న కళత్తూరు ప్రజలను ప్రభు త్వం మభ్యపెట్టినా, ధాతలు మాత్రం సహాయక చర్యలతోపాటు, సాయాన్ని అందిస్తున్నారు.మరి కొందరైతే నిస్వార్థం గా,నిరామయంగా సేవలు అందించి, మా నవత్వాన్ని చాటుకుంటున్నారు.ఇందు కు నిదర్శనం వేలూరు సర్పంచ్ శేఖర్ అ ని చెప్పొచ్చు. వివరాల్లోకి వెళితే కేవీబీ పురం మండలంలోనికళత్తూరుగ్రామాన్ని గత నెల 11తేదీ రాయల చెరువు తెగి వరద నీరు ముం చేసింది. ఈ ఘటనతో తరువాత ఆ గ్రామ ప్రజలు సర్వం కోల్పో యారు.ఈ విషయం తెలుసుకున్న చాలా మంది తమ గొప్ప మనస్సును చాటుకుని,అన్నీ విధాలా కళత్తూరును అక్కున చేర్చుకున్నారు.పలు స్వచ్చంద సంస్థలు సేవా కార్యక్రమాలతో పాటు,స హాయక చర్యల్లోను తోడున్నారు.నాయ కులు,పాలకులు,యువత, అధికారులు ఇలా అన్నీ దారుల్లో కళత్తూరు ప్రజలకు తమ వంతు సాయన్ని అందించారు. అంతే కాకుండా ప్రమాదం జరి గిన తొలి రోజు నుండి పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు ఒక క్రైస్తవ సంఘం సభ్యులు నల్ల టీ షర్ట్ ధరించి 90 శాతం పనులు పూర్తి చేయడమే కాకుండా నిత్యం నిత్యసరా లు అం దిస్తూ ఒక ప్రభుత్వం చేయాల్సిన అన్నీ ఏర్పాట్లు చేసింది.అదే విధంగా వేలూరు సర్పంచ్ శేఖర్ ఘటన జరిగిన రోజు నుండి నేటి వరకు తనకు చేతనైన సాయం చేస్తూ అందరి మ న్ననలు పొం దుతున్నారు.అప్పుడు నిత్యం అన్నదాన కార్యక్రమాలు చేయడం,నిత్యవసర సరుకులను అందిస్తూ వచ్చారు.అంతటితో ఆగకుండా ఒక్కో కుటుంబానికి 5 కిలోల బి య్యం చొప్పున పంపిణీకి సర్వం సిద్ధం చేసారు.ధీంతో కళత్తూరుతొ పాటు నియోజకవర్గం మొత్తం శభాష్ శేఖర్ అంటూ ప్రసంశల వర్షం కురిపిస్తున్నారు. శేఖర్,ఆయన కుటుంభ సభ్యులు మాత్రం ఇది కేవలం తమ భాధ్యతగా, సాటి మనిషికి చేస్తున్న సాయం మాత్రమే నన్నారు.





## శ్రీధర్ రెడ్డికి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు దక్కాలి

**: ఇంగిలాల రామ్మోహన్ ఆకాంక్ష**



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని దొరువుకట్ట గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మారంరెడ్డి శ్రీధర్ రెడ్డిని విద్యానగర్ లోని ఆయన నివాసంలో మంగళవారం సిద్ధవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువనాయకుడు ఇంగిలాల రామ్మోహన్ కలిసారు. గూడూరులోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్నీ మండలాలు, గ్రామస్థాయి అనుబంధ కమిటీల నియామకం జరిగిన విషయం తెలిసిందే. గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆశీస్సులతో మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోట మండల రైతు సంఘం అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ క్రమంలో ఇంగిలాల రామ్మోహన్ శ్రీధర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. శ్రీకృష్ణుని చిత్రపటం బహూకరించి శుభాభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఇంగిలాల రామ్మోహన్ మాట్లాడుతూ వివాదరహితుడు, సౌమ్యుడు, సమర్థుడు శ్రీధర్ రెడ్డిని కోట మండల రైతు సంఘం అధ్యక్షులుగా నియమించిన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ధన్యవాదములు తెలిపారు. శ్రీధర్ రెడ్డికి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు దక్కాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ మారుపేరైన టీడీపీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు, సముచిత స్థానం దక్కుతుందనే దానికి శ్రీధర్ రెడ్డి నియామకమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ సీనియర్ నాయకులు చిల్లకూరు దశరధరామిరెడ్డి, మారంరెడ్డి శ్రీధర్ రెడ్డిల నేతృత్వంలో టీడీపీకి ఘన విజయాలు చేకూరడం ఖాయంగా రామ్మోహన్ అభిప్రాయపడ్డారు.

## ద్విత్వా తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తం



**తడ, మేజర్‌న్యూస్ :** దిత్వా తుఫాన్ విజృంభిస్తున్న సందర్భంగా తడ మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖ అధికారులను ఎంపీడీవో శేఖర్ నాయక్ అప్రమత్తం చేశారు మంగళవారం మండలంలోని లోతట్టు ప్రాంతాలైన అపాచీ కంపెనీ గేటు వెండ్లూరుపాడు కాజ్వే, కాదలూరు కాజ్వే లను ఎంపీడీవో పరిశీలించారుప్రవహించే ప్రాంతాలు లోని ప్రజలకు కాజ్వే ప్రవహించే ముంపు ప్రాంతాల ప్రజలవద్దకు వెళ్లి తుఫాన్ ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎంపీడీవో తో పాటు టిడిపి నేత సెల్వం, కాదలూరు మాజీ సర్పంచ్ వేలూరు చంద్రయ్య, మండల స్పెషల్ అధికారి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రకాష్, ఏపీవో నాగరాజు, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహశీల్దార్



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** ధిత్వా తుఫాన్ ప్రభావం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రత కోసం పరిపాలన యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. మండల తహసీల్దార్ సుధీర్ రెడ్డి స్వయంగా మండలంలోని కీలక ప్రాంతాలను పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. వరదయ్యపాలెం మండలంలోని గోవర్ధనపురంలో సమీపంలోని ఉన్న బ్రిడ్జ్ వద్దకు వెళ్లి వరద నీటి స్థాయి, ప్రవాహం, ప్రమాద అవకాశాలను తహసీల్దార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని ఇక్బాల్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో అధికారులు.. ఈ నేపథ్యంలో ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాహసిల్దార్ తెలిపారు. అధికారులకు సూచనలు..పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు తప్పనిసరిగా మండల ప్రధాన కార్యాలయం (హెడ్క్వార్టర్) లో ఉండి పర్యవేక్షణ చేపట్టాలి. సంబంధిత లైన్ డిపార్ట్మెంట్లు కూడా తమ సిబ్బందిని హెడ్క్వార్టర్లో ఉంచి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పై సూచనలు ప్రజలకు తెలిపారని, ప్రతి ఒక్కరూ సహకరించి భద్రతా చర్యలు తీసుకోవాలి. తహసిల్దార్ తెలిపారు.

## ఎం.రమాదేవికి డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** యశోద నగర్ లోని లిటిల్ ఏంజెల్స్ విద్యాసంస్థల అధినేత ఎం.రమాదేవికి డాక్టరేట్ లభించింది. ఈ మేరకు అమెరికాలోని గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ఆమె విద్యారంగంలో గత కొన్ని ఏళ్లుగా చేస్తున్న సేవలను పరిగణలోకి తీసుకుని టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ రాధాక్రిష్ణన్ అభ్యర్థన మేరకు ఆమెకు ఈ అరుదైన గౌరవం లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఆమెను మంగళవారం ఘనంగా సన్మానించి ఆమె సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. పాఠశాల అధినేతకు కే రాజగోపాల్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ శ్వేతా రెడ్డి, లిటిల్ ఏంజల్స్ ఎడ్యుకేషనల్ సొసైటి సభ్యులు ఎం శేఖర్ రెడ్డి, సి అరవింద్ రెడ్డి, కేఆర్ సుస్మిత, ఎంసీ లక్ష్మి, తోపాటు పలువురు అభినందించి ఘనంగా సత్కరించారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ వై.పద్మశ్రీ, అధ్యాపకులు సత్కరించి అభినందించారు.

## రైతులకు యూరియా పంపిణీ



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** మండలం పెద్దకనపర్తి సచివాలయంలో మంగళవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు చెరుకూరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల అభివృద్ధి ఒక టీడీపీతోనే సాధ్యమవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు యూరియాను సచివాలయాలు ద్వారా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రతిభ, ఆయకట్టు అధ్యక్షుడు చెరుకూరి బత్తి నాయుడు , టిడిపి నాయకులు కొరపాటి వాసు నాయుడు, చెరుకూరి శంకరయ్య , మాజీ సర్పంచ్ దాసరి చలపతి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

**పలమనేరు మేజర్ న్యూస్:**



పెద్ద పంజాణి మండలం, రామాపురం గ్రామ సమీపం లోని బసాపురం క్రాస్ వద్ద గంజాయి తరలిస్తూ పట్టుబడిన ఇద్దరు నిందితులను పంజాణి పోలీసులు అరెస్టు చేశారు. పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ కథనం మేరకు వివరాలిలా.... పంజాణి మండలం, శంకర్రాయల పేట కు చెందిన మస్తాన్, పుంగనూరు టౌన్ కు చెందిన శ్యామల విజయవాడలో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర నుంచి 2.1కేజీల గంజాయి కొనుగోలు చేసి పంజాని మండలంలో విక్రయించేందుకు తరలిస్తుండగా పెద్దపంజాణి సీఐ పరశురాముడు, ఎస్సై మరెప్ప సిబ్బందితో కలిసి వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 31,500 ఉంటుందని అంచనా వేశారు. రిమాండ్ నిమిత్తం ముద్దాయిలను కోర్టుకు తరలించారు. అదేవిధంగా బైరెడ్డిపల్లి మండలంలో పాత గంజాయి కేసులో పరారీలో ఉన్న ఫైరోజ్ అనే వ్యక్తిని కూడా ఈరోజు ఉదయం బైరెడ్డిపల్లి మండలం జాలారిపల్లి బస్ స్టాప్ వద్ద అరెస్ట్ చేసినట్లు సీఐ పరశురాముడు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి ప్రభాకర్ పలమనేరు అర్బన్ సీఐ మురళి మోహన్, సి ఐ పరశురాముడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం ధ్యేయం

**– కుప్పంలో పెన్షన్ తో పాటు తిరుమల లడ్డూ పంపిణీ**

**– ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టీటీడీ బోర్డు మెంబర్ శాంతారాం**



**కుప్పం, మేజర్‌న్యూస్:** దళితులు, బడుగు బలహీనవర్గాలు అభ్యున్నతే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఆర్టిసి వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాంలు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో భాగంగా వీరు ఇరువురు కుప్పం మండల పరిధిలోని కంగుంది ఎస్సీ, ఎస్టీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. పెన్షన్ల పంపిణీతో పాటు ఒక్కొక్క లబ్ధిదారులకి శ్రీవారి లడ్డూ ప్రసాదమును అందజేశారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రావడంతో మరల దళితులు వెనుకబడిన వర్గాలకు జవజీవాలు వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపించి దళితులకు పెన్షన్లతో పాటు లడ్డు ప్రసాదాలు ఇచ్చి స్వామి ఆశీర్వాదాలు అందజేయాలని చెప్పారన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యే కు ప్రోటోకాల్ పాటించని ఈఓపై చర్యలు తీసుకోవాలి



**తడ, మేజర్ న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని సురుటుపల్లి దేవస్థానం ఈఓ సత్యవేడు దళిత ఎమ్మెల్యేకు ప్రోటోకాల్ పాటించని కారణంగా ఆమెపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఐడిజెఎస్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలోని ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఎన్నికల్లో గెలిచినప్పటికీ సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం ఈవో రాజకీయ కారణాలతో ప్రోటోకాల్ పాటించకుండా అవమానిస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేలకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులు బాధ్యతలను అధికారులు గౌరవించాలని సూచించారు. దేవస్థానం ఈఓ ఎమ్మెల్యే పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఉన్నత అధికారులు, దేవదాయ శాఖ మంత్రి జోక్యం చేసుకొని ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం సమస్యలు పరిష్కరించండి:

**– ఎమ్మెల్యే బొజ్జల**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో డిఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం పలు సమస్యలపై శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వినతిపత్రం అందించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యలు, భూ సమస్యలు, ఫారెస్ట్ రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జి మంత్రిని కోరారు.

## క్యాంపస్ డ్రైవ్‌లో 62 మందికి ఉద్యోగాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ లోని ఎంసీఏ, ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలకు ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన డ్రైవ్ లో 62 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని ప్లేస్మెంట్ అధికారి ఆచార్య బి.కిషోరి తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థినిలను ఉపకులపతి ఆచార్య వి.ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజిని, ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ పి. మల్లికార్జున అభినందించారు.



## పార్టీలకతీతంగా అర్హులందరికీ నిత్యావసర సరుకులు : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి, మేజర్ న్యూస్:**



అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ ను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పేదల కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్లు ను ప్రభుత్వం పునః ప్రారంభించింది అని ఆయన తెలిపారు. 10వ డివిజన్ పరిధిలోని 35వ రేషన్ షాప్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం ఉదయం పునః ప్రారంభించారు. కార్డుదారులకు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీ కృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, ఎన్డీఏ నాయకులు భరణి యాదవ్, రాజా రెడ్డి, వెంకటేశ్వర్లు, ఈతమాకుల హేమంత్ యాదవ్, గంగమ్మ గుడి ఆలయ పాలకమండలి సభ్యులు రుద్ర కిషోర్, ఆనంద్ గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి



**– విద్యార్థి సంఘాలకు సెమినార్ హాల్లు కేటాయించాలి : విద్యార్థి సంఘ నేతలు డిమాండ్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో విద్యార్థి సంఘాల సమావేశాలకు సెనేట్ హాల్, ఆడిటోరియాలను కేటాయించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఐక్య విద్యార్థి సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వర్సిటీలోని అన్ని విద్యార్థి సంఘాలు కలసి వీసీ నర్సింగరావు, రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు లకు వినతిపత్రం అందజేశాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎ రాష్ట్ర యూనివర్సిటీల కో కన్వీనర్ అశోక్ కుమార్, వర్సిటీ వైయస్సార్ సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు మన్నెం ప్రేమ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ వర్సిటీ ఇంచార్జ్ చిన్న, జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఎన్ఎస్ఈఆర్ఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, నెల్సా వ్యవస్థాపకుడు సుందర్ రాజు, పీడీఎస్ఓ జిల్లా అధ్యక్షురాలు స్రవంతి, ఏఐడీఎస్ఓ జిల్లా కార్యదర్శి నవీన్ కుమార్, బీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, భారతీయ దళిత విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు కొండ యుగంధర్, విద్యార్థి సంఘాల నాయకులు నాయకులు మహేష్, ముని పాల్గొన్నారు.

## శివయ్య సేవలో దేవాంగ సంక్షేమ సంఘం ప్రముఖులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఏపీ దేవాంగ సంక్షేమ సంఘం యువత అధ్యక్షులు పులి రామచంద్ర ఆధ్వర్యంలో రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు వుటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అధ్యక్షులు బండారు ఆనంద్ ప్రసాద్, పిచ్చుక శ్యామ్ చేనేత విభాగం అధ్యక్షులు మరియు చింతబట్ల గంగ సత్యనారాయణకి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనం దగ్గరుండి వేద పండితులు ఆశీర్వచనం చేయించారు. వారికి అధ్యక్షులు పులి రామచంద్ర దగ్గరుండి స్వామి దర్శనం అమ్మవారి దర్శనం చేయించిన పులి రామచంద్ర కు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## 13న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన గుంటూరులోని హిందూ కాలేజీ ఆఫ్ ఫార్మసీలో నిర్వహించే మెగా జాబ్ మేళాను జిల్లాలోని బ్రాహ్మణ యువతీ యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆ సమాఖ్య గౌరవ సలహాదారుడు సీఆర్.శేషగిరిరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి సభ్యులతో కలిసి మెగా జాబ్ మేళా కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 50 కంపెనీలు పాల్గొని ఉద్యోగాల ఎంపిక చేపడతారని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలలో 90 శాతం మంది బ్రాహ్మణ నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పదవతరగతి నుంచి డిగ్రీ, బీటెక్ వరకు విద్యార్హతులు కలిగిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని బ్రాహ్మణ నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సమాఖ్య సభ్యులు చిత్రపు హనుమంతరావు, భాగవతుల జయలక్ష్మి, ఏ.సుబ్బారావు, ఎన్.ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శ్రీకాంత్‌ను కలిసిన టీడీపీ నాయకులు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ను చిత్తూరు టీడీపీ నాయకులు టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, కార్యనిర్వాహక కార్యదర్శి జయచంద్ర నాయుడులు కుప్పంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆకాంక్షించారు. అదే విధంగా టీడీపీ అమలు చేస్తున్న పథకాలను ప్రతి లబ్దిదారునికి అందిస్తున్నారన్నారు. అలాగే చిత్తూరు జిల్లాను కూడా అభివృద్ధి పథంలో నడిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## కే సి హాస్పిటల్ చే ఉచిత వైద్య శిబిరం




**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం జాతీయ సేవా పథకం సమన్వయకర్త ఎల్ బి ప్రదీప్ కుమార్ మరియు కుప్పం లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ డా . మహేష్ సంయుక్త ఆధ్వర్యంలో కె సి హాస్పిటల్ కుప్పం వారి సహకారంతో గుడిపల్లి మండలం శెట్టిపల్లి గ్రామపంచాయతీ నందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రధానాచార్యులు వి నారాయణమూర్తి తెలిపారు. శెట్టిపల్లి గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలకు అలాగే జడ్పీ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కొరకు వివిధ రకాల టెస్టులను నిర్వహించి తగిన సూచనలు సలహాలు అందించి మందులు సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ పీజీ సెల్వం, క్లబ్ మెంబర్ జయరాం నాయుడు, హెల్త్ క్యాంప్ ఇన్చార్జి డా బిందు వరప్రసాద్ వారి బృందం , ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లతో పాటు అధ్యాపకులు డా జి నాగరాజు, సి శ్రీనివాసులు, ఎల్లప్ప, బాలకృష్ణ మరియు గ్రామ సర్పంచ్ ఎల్లప్ప, కుప్పం నియోజకవర్గ విద్యార్థి సంఘ నాయకులు ప్రశాంత్ జడ్పీ హైస్కూల్ శెట్టిపల్లి హెడ్మాస్టర్ రమణప్ప ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది తెలిపారు.

## పార్టీ అధిష్టాన నిర్ణయమే అందరికీ శిరోదార్యం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** టిడిపిలో ఉన్న ప్రతి కార్యకర్త, నాయకులందరూ పార్టీ అధిష్టానం గొడుగు కింద పనిచేయాల్సి ఉందని, అందు వల్ల పార్టీపరంగా తీసుకుంటున్న అధిష్టాన నిర్ణయాలు కూడా అందరికీ శిరోధార్యమని టిడిపి ప్రత్యేక పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మారెడ్డి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల రాక్షస పాలనను అంతమొందించడానికి అనేక పరీక్షలను ఎదుర్కొని పార్టీ జెండాలు మోసిన నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పరిశీలకులు సురేష్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ పరంగా ఏదైనా సమస్యలు తలెత్తితే రోడ్డుపైకి రాకుండా అంతర్గతంగా చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు. సమావేశంలో మాజీ టిడిపి మండల అధ్యక్షులు పరమశివం,మాజీ ఎంపీపీ మస్తాన్,క్లస్టర్ ఇంచార్జ్ శివ కుమార్ నాయుడు, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, లోకయ్య రెడ్డి,మురళి( చికెన్ చిన్న) సర్పంచులు గోవిందస్వామి, రూబెన్ పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని తాళ్వాయి పాడు గ్రామ సమీపంలో ఉన్న ఎంజీ టాఫే ట్రాక్టర్ షోరూంలో మెకానిక్‌గా పనిచేస్తున్న పేట లక్ష్మన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మృతుని కుటుంబానికి ఎంజీ బ్రదర్స్ ఎండీ మాచాని గంగాధర్ చేయూత అందించారు. ఎంజీ బ్రదర్స్ షోరూం వద్ద మంగళవారం మృతుని భార్య రాధికకు గంగాధర్ రూ 6లక్షల ఇన్సూరెన్స్ నగదు చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ షోరూంలో విధులు నిర్వర్తిస్తుండే లక్ష్మణ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో తమ సంస్థ తరపున రూ 11లక్షల నగదు చెక్కులను మృతుని కుటుంబానికి అందించినట్లు వెల్లడించారు. తమ సంస్థలో పనిచేస్తున్న లక్ష్మణ్ మృతి చాలా బాధకరమన్నారు. మృతునికి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారని ఆ కుటుంబానికి తమ సంస్థ తరపున సహాయక సహకారాలు అందిస్తామని అదేవిధంగా మృతుని భార్యకు తమ షోరూంలో ఉద్యోగం కల్పించే విధంగా చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏజీఎం మల్లి, మేనేజర్ బద్రీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు రూ.కోటి విలువైన ఎలక్ట్రికల్ ఆటోఈ ఆటోలు పంపిణీ

**శాంతిపురం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు కుప్పం నియోజకవర్గాన్ని స్వర్ణ కుప్పంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ శాంతీపురం కార్యక్రమాన్ని మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలకు కోటి రూపాయల విలువైన 500/300 కేజీల సామర్థ్యం కలిగిన ఎలక్ట్రికల్ ఆటోఈ ఆటోలు లను ప్రభుత్వ విప్ శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ కుప్పం,కడ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీ వికాస్ ముర్మత్ పంపిణీ చేసారు. ఇకపై గ్రామ పంచాయతీలలో వున్నటువంటి ఎలక్ట్రికల్ ఆటోల ద్వారా ప్రతి రోజు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సి ఆర్ పి లసహాయంతో ఇంటింటి చెత్తను సేకరించి,సేకరించిన చెత్తను మండలంలోని ప్లాంటుకు తరలించి, తరలించిన ఆ వ్యర్థాలను (ఏడు) రకాలుగా వేరుచేసి, వాటిని మార్కెంటిగ్ చేస్తాము. ఈ ఇంటింటి చెత్త సేకరణను సమర్థవంతముగా సిఆర్పిల సహాకారంతో చెత్తను సేకరించి, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లకు తరలించి, సేంద్రియ ఎరువులను తయారు చేసి రైతులకు సరఫరా చేసి, ప్రతి గ్రామ పంచాయతీలలో 1 ఎకరా నుండి 5 ఎకరాల వరకు ఉద్యానవన పంటలకు ఈ సేంద్రియ ఎరువుల ద్వారా పంటలను ప్రయోగ్మాతకంగా చేపడుతున్నట్లు ఎంపీడీఓ ఏపీ ఆర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు విశ్వనాథ నాయుడు, ఉదయ్ కుమార్, సింగల్ విండో చైర్మన్ గోపాల్, విజయరామిరెడ్డి,,శ్యామల,చంద్రకళ నాగరాజు,రాజేంద్ర





విజయ్ కుమార్ కేశవులు మాజీ ఎంపీటీసీ శ్రీరాములు ,గజేంద్ర,కిషోర్లు అధికారులు తాసిల్దార్ ప్రకాష్ బాబు తాసిల్దార్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మనోజ్ఞ పంచాయతీ కార్యదర్శులు రవి నాయక్ అశ్వత్ నారాయణ స్వాతి వనిత శివ శంకర్ జయప్ప హరీష్‌లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దేవునికి లోబడే గుణం కలిగి ఉండాలి : డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్



**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ దేవుడికి లోబడేటటువంటి గుణం కలిగి ఉండాలని బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ సూచించారు. మంగళవారం విజయనగరం పట్టణంలోని సిటీ చర్చ్ నందు బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యునైటెడ్ క్రిస్మస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రిస్మస్ వర్తమానాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రైస్తవునికి దేవునికి లోబడేటటు వంటి గుణం కలిగి ఉండాలని, అటువంటి గుణం కలిగిన మరియా, యోసేపును బెత్లెహేములో ఏసుప్రభు పుట్టడానికి వారిని వాడుకున్నాడని,అదేవిధంగా గొర్రెల కాపరులుచే ఈ వర్తమానాన్ని లోకానికి మొట్టమొదటిగా చాటించారని,దేవుని పిలుపుని అంగీకరించిన వీరిని దేవునిచే అద్భుతంగా వాడబడి ఈ లోకానికి సువార్త మనము అందించారని అన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ ని కట్ చేసి దాదాపు 200 నంది పాస్టర్లకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్ర మానికి బిషప్ జాన్ మోసెస్ అధ్యక్షత వహించగా రెవరెండ్ ఎం.ఎ.అనిల్ పాల్ ప్రధాన కార్యదర్శి అతిథులను సభకు పరిచయం చేశారు. మోసెస్,బిషప్ జాన్ పాల్,అమెరికా దేశము లోని వరల్డ్ బ్యాంక్ నుండి జాస్మిన్ మీసారపు,డోనాల్డ్ లాజరస్ గొల్లపల్లి తదితరులు పాల్గొన్నారు.

## టైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**– జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేతలు**



**తిరుపతి, మేజర్ న్యూస్:** దీర్ఘకాలికంగా ఉన్న రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అన్నగాని సత్యప్రసాద్‌ను జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు కలసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. మంగళవారం రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ స్వగృహంలో మంత్రిని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా సహా అధ్యక్షులు టి గోపాల్ నేతృత్వంలో ఉద్యోగ సంఘ నేతలు కలిశారు. తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రికి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించే దిశగా చొరవ చూపుతానని వారికి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రిటైర్డ్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కేఆర్ శంకర్ జిల్లా సంఘటన కార్యదర్శి పెద్దపాలెం పాపయ్య నగర కోశాధికారి మునికృష్ణ సహాధ్యక్షులు టీవీ రమణ పెన్సిల్ సంఘ నేతలు కృష్ణయ్య కృష్ణమూర్తి లు కలిసిన వారిలో ఉన్నారు.

## గాంధీనగర్ శ్మశాన వాటిక దారి ఏర్పాటు



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** దశాబ్దాల కాలం నుండి ఎదుర్కొంటున్న శ్మశానానికి వెళ్లే. దారి సమస్యకు కూటమి ప్రభుత్వం నాయకులు పరిష్కార మార్గం చూపెట్టారు. జెసిబితో స్మశానానికి వెళ్లే దారిని చదును చేసి ప్రజల అందుబాటులోకి తీసుకొచ్చారు. తిరుపతి రూరల్ చంద్రగిరి నియోజకవర్గ సి మల్లవరం పంచాయతీ గాంధీనగర్ గ్రామానికి సంబంధించిన స్మశాన వాటికకు వెళ్లే దారి సమస్య దశాబ్దాల కాలం నుండి పరిష్కారానికి నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. గత ఎన్నికల ప్రచార సమయంలో శ్మశాన వాటి సమస్య పరిష్కరించాలని స్థానిక ప్రజలు ప్రస్తుత శాసనసభ్యులు పులివర్తి నానికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సహకారంతో సి మల్లవరం పంచాయతీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మనోహర్ చౌదరి ఆధ్వ ర్యంలో మంగళవారం గాంధీ నగర్. శ్మశాన వాటిక కు వెళ్లే దారిని జెసిబితో చదును చేసి రోడ్డు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. మరి కొద్ది రోజుల్లో సిమెంట్ రోడ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు దీంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## రొంపిచర్ల మండలాన్ని మదనపల్లి జిల్లాలో కలపాలి



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలాన్ని మదనపల్లి జిల్లాలో కలపాలని మండల ప్రజలు కోరుతున్నారు. రొంపిచెర్ల మండలాన్ని చిత్తూరు జిల్లాలోనే ఉంచడం వలన విద్యా, వైద్య, ఉపాధి రంగాల్లో వెనుకబడి ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. రొంపిచెర్ల మండల కేంద్రం నుంచి చిత్తూరు కేంద్రం దాదాపు 75 కిలోమీటర్ల దూరం లో ఉందన్నారు. రెవెన్యూ డివిజన్ కూడా చిత్తూరు చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. రొంపిచెర్ల మండలానికి అతి సమీపంలో 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న పీలేరును రెవిన్యూ డివిజన్ గా కేటాయించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రొంపిచెర్ల మండలాన్ని మదనపల్లి జిల్లాలో కలిపి, పీలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో" గ్రేట్ విజన్ సొసైటీ" స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.జి.వి.ఎస్ బాబు, దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మడూరు నూరేషా, విద్యావేత్త డాక్టర్ రఘునాథ్, మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఓబులేష్, మైనార్టీ నాయకులు బావాజీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## అకడమిక్ ఇన్స్ స్ట్రక్టర్లు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతి అర్బన్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో అకడమిక్ ఇన్స్ స్ట్రక్టర్లు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ బాలాజీ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 5వ తేదీలోపు తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. తాత్కాలిక ప్రాతిపధిక చెపట్టే ఈ ఉద్యోగం వచ్చే ఏడాది మే 7వ తేదీవరకు కొనసాగుతుందని, స్కూల్ అసిస్టెంట్కు నెలకు రూ.12వేలు, ఎస్ఓటీకి నెలకు రూ.10వేల గౌరవ వేతనం అందిస్తామని తెలియజేశారు. అర్బన్ మండల పరిధిలో బేరి వీధిలోని ఎమ్బీహెచ్ఐ పాఠశాలల్లో ఇంగ్లీషు, ఎంసీయూపీఎస్ యూహెచ్ వాడలోని పాఠశాలల్లో ఇంగ్లీషు, పీకే వీధిలోని ఎమ్సీహెచ్ఎస్ పాఠశాలలో పీఎస్ సబ్జెక్టు, నెహ్రూ వీధిలోని ఉర్దూ ఎమ్సీహెచ్ఎస్ పాఠశాలల్లో ఇంగ్లీషు, అదే పాఠశాలల్లో పీస్, సోషల్ సైన్స్ లో పనిచేయాల్సి ఉంటుదని తెలిపారు. తిరుపతి అర్బన్ మండల పరిధిలో ఆరు ఖాళీలు ఉన్నాయని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు మండల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు

# కత్తెరపల్లి బిసి హాస్టల్‌లో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ రాత్రిబస



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మండలం కత్తెరపల్లి పంచాయతీ కత్తెరపల్లి బిసి బాలుర వసతి గృహం నందు సోమవారం రాత్రి బిసి విద్యార్థులు - 29 ఎస్సీ విద్యార్థులు - 38 విద్యార్థులు ఎస్టి 01 ఓసి విద్యార్థులు - 01ప్రస్తుతం ఉన్న 27 మంది విద్యార్థులను ఉద్దేశించి ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు జనసేన నియోజకవర్గ బాధ్యతలు మాట్లాడుతూ నేను కాపీ కొట్టను పక్క చూపు చూడను అనే అగ్రిమెంట్ మీద ఉపన్యశించిన ఆ తర్వాత హాస్టల్‌లో విద్యార్థులకు ఎలాంటి అవసరాలు కావాలి, హాస్టల్ నందుగల సమస్యలను అడిగి తెలుసుకుని,హాస్టల్ బిల్డింగ్ మొత్తం చిన్నపాటి వర్షానికి ఉరుస్తుంది, హాస్టల్ బిల్డింగ్ పైన మొత్తం వాటం వేయాలి. హాస్టల్ పక్కనే ఒక నీటి కుంట ఉంది. దోమల బెడ దెక్కువ ఉన్నందువలన కిటికీలకు మెష్ అవసరం ఉంది మంచినీటి సౌకర్యం కోసం ఆర్వో వాటర్ ప్లాంట్ హాస్టల్ మొత్తానికి కొత్తగా పెయింట్ వేయాలి. దోమల బెడద ఎక్కువగా ఉంది పై సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలకు పరిష్కారం చూపు తానని హామీ ఇచ్చి, విద్యార్థుల మధ్యలో రాత్రి బస్తా చేశారు కూట మి ప్రభుత్వం తరపున హాస్టల్ విద్యార్థులకు 4000/- నాలుగు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాదాసి వెంకటేష్, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి అన్నామలై, వెదురుకుప్పం యువజన నాయకులు చందు,జనసేన నాయకులు శరవనన్ మరియు హాస్టల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# తిరుమలలో ఘనంగా చక్రతీర్థ ముక్కోటి



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి మంగళవారం ఘనంగా జరిగింది. ప్రతి ఏడాదీ కార్తీక మాసంలో చక్రతీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవారి ఆలయ అర్చ కులు, పరిచారకులు, భక్తులు ఉదయం మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ శ్రీ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామివారికి, ఆంజనేయ స్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం చేపట్టి హారతి ఇచ్చారు. హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్కంద పురాణం ప్రకారం పద్మనాభ మహర్షి అనే యోగి చక్రతీర్థంలో 12 సంవత్సరాలు తపస్సు చేశాడు. అందుకు సంతసించి శంఖు, చక్ర, గధా భూషితుడైన శ్రీ మహావిష్ణువు ఆతనికి ప్రత్యక్షమై కల్పాంతం వరకు తనకు పూజలు చేయాలని చెప్పి అంతర్ధానమయ్యాడు. పద్మనాభ మహర్షి స్వామి ఆజ్ఞానుసారం చక్రతీర్థంలో తపస్సు చేశాడు. అయితే ఒకనాడు ఓ రాక్షసుడు అతనిని భక్షించడానికి రాగా మహర్షి తిరిగి స్వామివారిని ప్రార్థించాడు. అప్పుడు స్వామి తన చక్రాయుధాన్ని పంపించి ఆ రాక్షసుని సంహ రించాడు. అటు తరువాత ఆ మహర్షి శ్రీ సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండి భక్తులకు రక్షణ కల్పించాల్సిందిగా స్వామి వారిని కోరాడు. భక్తవల్లభుడైన స్వామివారు తన సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండేలా ఆజ్ఞాపించడంతో ఈ తీర్థం చక్రతీర్థంగా ప్రసిద్ధిగాంచింది. వరాహ పురాణ నేపథ్యంలో తిరుమలలోని శేషగిరులలో వెలసివున్న 66 కోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైనవిగా చెప్పబడే సప్త తీర్థాలలో చక్రతీర్థం ప్రముఖ తీర్థంగా భాసిల్లుతోంది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



# శ్రీవారి సేవకులకు శిక్షణా కార్యక్రమం



**తిరుమల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా వారిలోని నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే 'ట్రెయిన్ ద ట్రైనీస్' శిక్షణా కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. మంగళవారం తిరుమలలోని సేవా సదన్-2లో గ్రూప్ సూపర్వైజర్ల (మాస్టర్ ట్రైనర్లు) లకు నిర్వహించిన తొలి బ్యాచ్ 'ట్రెయిన్ ద ట్రైనీస్' శిక్షణా కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి సేవకులు హిందూ ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లు అని చెప్పారు. దేశవిదేశాల నుండి తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు సేవ చేయడంలో శ్రీవారి సేవకుల పాత్ర అత్యంత కీలకమైనది తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా తమ తమ ప్రాంతాల్లోని శ్రీవారి సేవకులకు గ్రూప్ సూపర్వైజర్లు శిక్షణ ఇచ్చేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్, ఐఐఎం-అహ్మదాబాద్ నిపుణులు శిక్షణ మాడ్యూల్‌లను రూపొందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పండితులు డా. మేడసాని మోహన్, డా. దామోదర్ నాయుడు, డా. శ్రీనివాస్, టీటీడీ ఛీఫ్ వీఆర్వో డాక్టర్ టి.రవి, పీఆర్వో కుమారి నీలిమ, సేవా సదన్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్కూల్ బస్సుకు ప్రమాదం..

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధి లోని దావాది గుంట వద్ద ట్రైనీ టాట్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ బస్సుకు ప్రమాదం చోటు చేసుకొంది. ట్రైనీ టాట్స్ సిబి ఎస్ ఈ స్కూల్ నుండి కెఆర్పి కాలనీకి వెలుతున్న బస్సులో 20 మందికి పైగా పిల్లలు, సిబ్బంది ఉన్నారు. అయితే బస్సు యొక్క బ్రెక్ ఫియిల్ రావడంతో దీంతో బస్సు అదుపు తప్పి పొలాల్లోకి వెల్లి పోవడంతో ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట సబ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మ నాయుడు సంఘటన స్థలానికి చేరుకుని ఎలా జరిగింది. అన్న దానిపై సమాచారాన్ని సేకరించే పనిలో ఉన్నారు. అయితే పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.




# ఉరేసుకుని మహిళా టీచర్ ఆత్మహత్య





**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో ఓ మహిళా టీచర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం వెలుగు చూసింది. ఈ ఘటన పై స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా సోమయ్య వీధికి చెందిన ఆర్టీసీ కండక్టర్ యువరాజ్ 13 ఏళ్ల కిందట గాయత్రి (34)ని ప్రేమ వివాహం చేసుకున్నారు. వీళ్లకు ఓ కుమారుడు ఉన్నాడు. గాయత్రి కుప్పంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా పని చేస్తోంది. కుటుంబ తగాదాల నేపథ్యంలో గాయత్రి మనస్తాపానికి గురైందని మంగళవారం ఉదయం కుమారుడిని కరాటే క్లాస్ కు పంపించి ఇంట్లో ఉరేసుకుని చనిపోయిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

**సారీ చెప్పి టీచర్ సూసైడ్ :** కుప్పంలో ప్రైవేట్ స్కూల్ టీచర్ గాయత్రి మంగళవారం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమె రాసిన సూసైడ్ లెటర్ను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఆ లెటర్‌లో' ఐ యం సారీ సుశాంక్.. ఐ యాం వెరీ వెరీ సారీ మై డియర్ ఫ్యామిలీ మెంబెర్స్ నా 'చావుకి ఎవరూ బాధ్యులు కారు' అని అందులో ఉంది. తన కుమారుడితో పాటు కుటుంబ సభ్యులను ఆమె క్షమాపణ కోరుతూ లెటర్ రాశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో ఇంకా తెలియాల్సి ఉంది.

# అనుమతులు లేని లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి

## పిఎంకె ఉడా చైర్మన్ డా. సురేష్ బాబు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా వేసిన అక్రమ లేఅవుట్లును, సైట్లను క్రమబద్ధీకరించుకోవాలని పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. మంగళవారం కుప్పం మున్సిపాలిటీ కార్యాలయంలో పిఎంకె ఉడా చైర్మన్ అధ్యక్షతన కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ.. కుప్పంలో ఎలాంటి అనుమతులు లేకుండా వేసిన అక్రమ లేఅవుట్లు, సైట్లను క్రమబద్ధీకరించుకోవాలని ఆయన సూచించారు. బి,పి,ఎస్. ఎల్,ఆర్,ఎస్ పథకాలకు సంబంధించి కుప్పం మున్సిపల్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అక్రమ లేఅవుట్లు ,ప్లాట్లు క్రమబద్ధీకరణ కోసం ఎంతో కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. అలాంటి వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు జిమ్ దాము, సోము శేఖర్, జాకీర్ అహ్మద్, సురేష్ కుమార్, ఎం.ఆర్ సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, ఎఎంసి డైరెక్టర్ ఇర్ఫాన్ మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాలు విడుదల



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అటానమస్ హోదాలో పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసింది. ఈ మేరకు మంగళవారం కళాశాలల్లో ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ నవంబర్ 3వ తేదీ జరిగిన మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. అతి తర్వగా పరీక్షా ఫలితాలను విడుదల చేసేందుకు సహకరించి కళాశాల అధికారులకు, అధ్యాపకులకు, సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు. ఈ పరీక్షల్లో 95శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎ విద్యుల్లత, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ జి భద్రమణి, డాక్టర్ సి దివ్యవాణి, సూపరిండెంట్ శాంతి, ఎగ్జామినేషన్ మెంబెర్స్ జి సుధాకర్, చంద్రశేఖర్, సంధ్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఎం ఆర్ ఓ కాళ్లు పట్టుకున్న ఎస్సీ, ఎస్టి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు రాజా

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎం ఆర్ ఓ కార్యాలయంలో ఎం ఆర్ ఓ రాము ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్సీ ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజా మాట్లాడుతూ ఇప్పటికే అనేకమార్లు ఎస్సీ ఎస్టి మానిటరింగ్ కమిటీ సమావేశాల్లో దళితులకు స్మశాన వాటికలకు భూమిని కేటాయించాలని పలుమార్లు విన్నవించామని అయినా కూడా ఎం.ఆర్.ఓ, సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలో ఉన్న పంచాయతీల్లోని ఎస్సీ ఎస్టీ లు నివసిస్తున్న గ్రామాల్లో ప్రజలకు చాలావరకు వాగులు, వంకలు ,చెరువులు, గుంతల్లోనే స్మశానాలు ఉన్నాయని, వర్షాలు కురిసినప్పుడు అవి నిండి పారుతుంటాయని, ఆ సమయంలో మేము ఎక్కడ మరణించిన వారిని ఖననం చేసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎస్సీ ఎస్టీ స్మశానాలను కూడా శుభ్రం చేయడం లేదని అన్నారు. ఈ మధ్యనే నక్క బండలో మా దళితుడు చనిపోతే సమాధుల్లో ఖననం చేయడానికి తీసుకు వెళ్లి గుంత తవ్వితే అడుగు లోతు తీయకముందే గుంత నిండా నీరు నిండి పోయిందని, గుంతలో నీరు తీసివేసి ఆకులు, గడ్డి వేసి ఖననం చేయాల్సిన పరిస్థితి నెలకొందని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చట్టాలు అమలు చేయకపోతే మా పరిస్థితి ఏంటని అన్నారు. ఎక్కడైనా అనాధీనం, డీకే డి భూములు ఉన్న వాటిని గుర్తించి స్మశానానికి ఇవ్వాలని జీ ఓ ఉందని అలా భూములు లేనియెడల ప్రభుత్వమే కొనుగోలు చేసి స్మశానానికి ఇవ్వాలని జీఓ ఉందని, మీ కాళ్లు పట్టుకుంటాం మా దళితులకు స్మశానాలకు భూములను ఏర్పాటు చేసి ఇవ్వండి అని ఎం ఆర్ ఓ రాము కాళ్లను ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజా పట్టుకుని మా పరిస్థితి అర్థం చేసుకోండి సార్ మా దళితుల స్మశానాలకు భూములను కేటాయించి, ఉన్న స్మశానాలను శుభ్రం చేయించండి అని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ కమిటీ సభ్యులు రామయ్య, అశోక్, నరసింహులు, కంగా నెల్లూరు వెంకటరమణ, నరసింహులు పెద్ద సంఖ్యలో ఎస్సీ, ఎస్టీలు హాజరయ్యారు.





# ప్రజా ఆదరణ ఉన్నవారికే జాతీయ కాంగ్రెస్ పార్టీలో అధ్యక్ష పదవులు

**- ఏఐసిసి ఎన్నికల పరిశీలకులు జయ కుమార్**

**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండల కేంద్రంలో మంగళవారం జాతీయ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని జీడీ నెల్లూరు ఇంచార్జ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ ఎన్నికల పరిశీలకులు డా. జయ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుండి రాష్ట్ర స్థాయి వరకు అధ్యక్షుల మార్పు చేయాలన్న అధిష్టానం ఆదేశాలతో. చిత్తూరు జిల్లా అధ్యక్షుల పరిశీలనకు తాను బాధ్యత తీసుకున్నట్లు తెలిపారు. ప్రజా ఆదరణ ఉన్నవారికే అధ్యక్ష పదవిని తాను అప్పగిస్తామన్నారు. ఇలాంటి వాతావరణాన్ని కాంగ్రెస్ పార్టీలో మాత్రమే ఉంటుందని తెలిపారు. నేను కాంగ్రెస్ పార్టీలో ఎంపీగా లక్షల ఓట్లు మెజారిటీతో రెండు పర్యాయాలు అనూహ్యమైన మెజార్టీ సాధించి ఎంపిగా ప్రజలకు సేవలు అందించానన్నారు. జీడీ నెల్లూరు నియోజకవర్గంలో ఇంచార్జ్ రమేష్ బాబు అట్టహాసంగా సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ



జెండా కోసం ప్రతి ఒక్కరూ కష్టపడితే అదే మిమ్మల్ని కచ్చితంగా ఓరోజు అందలాన్ని ఎక్కిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు డా. దామోదరం, రాం భూపాల్ రెడ్డి, డీసీసీ కో ఆర్డినేటర్ పోటుగారి భాస్కర్, చిత్తూరు నగర అధ్యక్షులు టిక్కీ రాయల్, మాజీ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గౌతంతో పాటు నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బత్తినయ్యకోన భక్తులను ఆదుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ తలపా దామోదరం రెడ్డి**

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం ముసిలిపేడు గ్రామం వద్ద గల బతినయ్య కోనకు వెళ్లిన భక్తులు మార్గమధ్యంలో వరద నీరు ఉధృతిగా ప్రవహించడం వల్ల దారి తప్పిపోవడం అడవిలో దారి తెలియకుండా పోయారు. ఏర్పేడు మండలం ఎమ్మార్వో, ఎంపీడీవో లతో కలిసి తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ,అరుణ్,అజిత్ తదితరులు పాల్గొన్నారు.



# 4న వేణుగోపాల్ స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం లో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ఈనెల 4న కార్తీకదీపం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం ఆలయంలో సుప్రభాత సేవ మేల్కొల్పి, శుద్ధి తోమాల కొలువు పంచాంగ శ్రవణం అర్చన కార్యక్రమాలు జరుగుతుందని తెలిపారు. సాయంత్రం ఆలయం వద్ద కార్తిక దీపోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.



# అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ సాధ్యం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** ఎయిడ్స్ వ్యాధిని కేవలం సరైన అవగాహనతోనే అరికట్టవచ్చని స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీలమ్మ అన్నారు. మంగళవారం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి కేంద్రంలో హెచ్ఐవి-ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ ప్రమీలమ్మ, సమాజంలో ఎయిడ్స్ గురించి ఇంకా తప్పుదారుణాలు ఉన్నాయని, ప్రతి వ్యక్తి శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. అనంతరం పదిమంది బాధితులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, న్యూట్రిషన్ పౌడర్, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసిటిసి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, కౌన్సిలర్ చెంచమ్మ, ఎల్.టి. సోమశేఖర్, స్టెప్స్ ప్రాజెక్ట్ మేనేజర్ కళైవాణి, ఔట్రీచ్ వర్కర్లు భువనేశ్వరి, అరుణలత, అరుళ్ పాల్గొన్నారు.



# వడమాలపేట విద్యార్థికి రాష్ట్రస్థాయి జూడోలో పతకం



**పుత్తూరు, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా, చిగిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నవంబర్ 20 నుండి 30వ తేదీ వరకు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 14 జూడో రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిం చిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడమాలపేటలో చదువుచున్న 8వ తరగతి విద్యార్థిని ప్రణతి 36 కిలోల విభాగంలో పాల్గొని ప్రతిభ కనబరిచి రజత పతకాన్ని సాధించింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణా నవనీతం తెలియజేశారు. పతకం సాధించినటువంటి విద్యార్థిని ప్రణతి నీ, రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడానికి అనుమతించిన తల్లి తండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజలు

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉభయ దాతలుగా నడిపల్లి లక్ష్మీ మునస్వామి రాజు, మహేష్ అనూష, వినీషా ,సతీష్ నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు ఉపాధ్యక్షులు కృష్ణ స్వామి రాజు, ప్రసాద్ రెడ్డి, కార్యదర్శి, రాజేంద్రరెడ్డి,కోశాధికారులుప్రసాద్ రాజు, ప్రసాద్ యాదవ్,జనరల్ సెక్రటరీలు, సుబ్బరాయల్ యాదవ్ సంతానం, ప్రతీత్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు బాబు రెడ్డి, మునస్వామి,రమేష్ బాబు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలి

- శెట్టిపల్లికి సంబంధించి పట్టాలు త్వరితగతిన లబ్ధిదారులకు అందించాలి
- రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మాత్యులు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్




**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా , జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు.మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో విసి హాల్ నందు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించే జిల్లా సమీక్ష సమావేశ కార్యక్రమం జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు.తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుతం 30.174 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉందని, దీన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకుఅదనంగా 270.23 చదరపు కిలోమీటర్ల కు విస్తరించాల్సి ఉందన్నారు. ఇందుకోసం జిల్లాలోని ప్రజాప్రతినిధులు తమ సంపూర్ణ తోడ్పాటును అందించాల్సి ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ శెట్టిపల్లి సమస్యను పరిష్కరించడం జరిగిందని ఇందుకు సంబంధించి నిర్ణీత గడువులోగా సంబంధిత లబ్ధిదారులకు పట్టాలను అందజేయాలన్నారు. జనవరి 2026 సంవత్సరంలో ఫ్లెమింగో ఫెస్టివల్ ను మరింత ఘనంగా నిర్వహించాలని సూచించారు. అందరికీ ఇల్లు కార్యక్రమానికి సంబంధించి భూ సేకరణ కోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలన్నారు. టిడ్కో గృహాలకు సంబంధించి సంబంధిత మంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి నియోజకవర్గంలో 22ఏలో ఉన్న భూములు ఎండోమెంట్ పరిధిలో లేకుంటే అలాంటి భూములు 22ఏ నుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయాల నిర్మాణానికి, కోట, వాకాడు, బాలాయపల్లి, వెంకటగిరి,ఒజిలీ ,పెళ్లకూరు,సత్యవేడు, తొట్టంబేడు, నాగలాపురం, నారాయణవణం కార్యాలయాల మరమ్మతులకు రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించేలా చర్యలు చేపడతామన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. మొంతా తుఫాను సందర్భంగా జిల్లాలో తీసుకున్న తుఫాను నివారణ చర్యలలో భాగంగా 36 రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేశామని, 627 కుటుంబాలకు156.75 క్వింటాళ్ల బియ్యాన్ని, మత్సకారులకు చెందిన 4098 కుటుంబాలకు 2049 క్వింటాళ్ల బియ్యాన్ని,2295 చేనేత కుటుంబాలకు1147.50 క్వింటాళ్ల బియ్యాన్ని అందించామన్నారు. తుఫాన్ సందర్భంగా 70 రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. నవంబర్ ఆరో తేదీన కెవిబి పురం మండలం, ఓలూరు రాయలచెరువు తెగిపోవడంతో పోలీసు, రెవెన్యూ ,ఇతర జిల్లా అధికారుల సమన్వయంతో సకాలంలో స్పందించి నివారణ చర్యలు చేపట్టామన్నారు.నాలుగైదు రోజుల్లోనే సాధారణ స్థితికి తీసుకురావడం జరిగిందన్నారు.ఇందుకోసం 3.50 కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని అందించామన్నారు. శెట్టిపల్లి కి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని, ఈనెల 22వ తేదీలోగా అన్ని పనులను పూర్తి చేసి పట్టాలను కూడా లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అలాగే గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కోసం 10 లక్షల జనాభా ఉండేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఇందుకోసం తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట ,ఏర్పేడు, ఆర్ సి పురం లకు చెందిన 63 గ్రామపంచాయతీలను కార్పొరేషన్ లో కలిపేందుకు ప్రతిపాదించామని 13 గ్రామ పంచాయతీలు మాత్రమే ఆమోదం తెలిపారన్నారు. హాతీ రాంజీ మఠం సంబంధించి నివేదికను ప్రభుత్వానికి పంపుతున్నామన్నారు. జిల్లాలో అందరికీ ఇల్లు కార్యక్రమంలో గృహాలను మంజూరు చేసేందుకు భూసేకరణకు వెళ్లాల్సి వస్తుందన్నారు. స్వర్ణముఖి నది ,తొండవాడ ప్రాంతాలలోని ఆక్రమణలను తొలగించేందుకు సర్వే చేపడుతున్నామన్నారు. అలాగే స్వర్ణముఖి నది సుందరీ కరణ చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా సూచించారన్నారు. సింహాచలం కండ్రిగ రిజర్ ఫారెస్ట్ ల్యాండ్ ఉందని, ఇంతకుముందు ఆ గ్రామస్తులకు డీకేటీ పట్టా ఇచ్చారని, అయితే ఇటీవల కోర్టు వాటిని రద్దుచేసి ఇతర ప్రాంతాల్లో పట్టాలు ఇవ్వాలని సూచించారన్నారు. ఇందుకోసం సుమారు 200 ఎకరాల భూమి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు పరిధిలోని కలువాయి మండలాన్ని అలాగే నెల్లూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని సైదాపురం ,రాపూర్ మండలాలను తిరుపతి జిల్లాలోని గూడూరు రెవెన్యూ డివిజన్ లో కలిపేందుకు గజట్ నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. 2026 జనవరి నెలలో ఫ్లెమింగో ఫెస్టివల్ను పెద్ద ఎత్తున చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో సుమోటోగా కాస్ట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ 2,32,955 మందికి చేశామన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఏర్పేడు- పూడి మధ్య బైపాస్ లైను, గూడూరు -రేణిగుంట మధ్య మూడవ లైను, తిరుపతి - కాట్పాడిమధ్య డబుల్ లైన్ ,అలాగే సదరన్ రైల్వే పరిధిలో అరక్కోణం- రేణిగుంట మధ్య మూడు నాలుగు లైన్లు, గుమ్మిడి పూండి- గూడూరు మధ్య మూడు, నాలుగు లైన్లు6666.35 కోట్ల రూపాయలు ఖర్చుతో నిర్మించనున్నారని వీటి భూసేకరణ కోసం నిర్దిష్ట సమయాన్ని నిర్దేశించుకుని 2026 మార్చి 31 లోపు భూసేకరణను పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 16 తాసిల్దార్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అలాగే జిల్లాలో విబిపి మరియు వివిబిపి కార్యక్రమాలకు చెల్లించాల్సిన 6.45 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని మంత్రిని కోరారు.సమీక్షా సమావేశం అనంతరం పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా సమీక్షా కమిటీ మీటింగ్ జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అధ్యక్షతన జరిగిందన్నారు. ఈ సమావేశంలో అన్ని నియోజకవర్గ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా అధికారుల సమక్షంలో అన్ని రకాల సమస్యలపై సమీక్షించడం జరిగిందన్నారు. సుమారు నాలుగు గంటల పాటు జరిగిన ఈ సమీక్షలో ప్రతి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా అధికారులకు కూడా ప్రతి సమస్యను తగిన సమయంలో ఏ విధంగా పరిష్కారం చేయాలి అనే నిజంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది అన్నారు. మంత్రిగారు సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలో అధికారులకు సూచించామన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు మాట్లాడుతూ.. మంగళవారం జరిగిన సమావేశంలో దాదాపుగా 36 శాఖలపై అధ్యయనం చేయడం జరిగిందన్నారు. మునుపటి రివ్యూలో ఏమైనా పరిష్కారం కానీ సమస్యలు ఇంకా ఉంటే ఎలా చేస్తే బాగుంటుంది చర్చించుకొని ఒక కార్యచరణ రూపొందించుకొని వాటిని పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతిని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ చేయాలని ముఖ్యమంత్రి ఎప్పటినుంచో అంటున్నారని మున్సిపల్ కౌన్సిల్ లో కూడా అప్రూవల్ రావడం జరిగిందన్నారు. రాబోయే తరాలకు మంచి చేయాలని ముఖ్యమంత్రివర్యులు ఎప్పుడు ఆలోచిస్తూ ఉంటారని అన్నారు. తిరుపతి గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ అనేది ఒక మంచి పరిణామంగా భావించాలన్నారు. అలాగే ఇటీవల సంభవించిన ప్రకృతి వైపరీత్యాలు అయిన మొంతా తుఫాను, రాయల చెరువు సంఘటనలలో అధికార యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులు అందరూ ఎక్కడ కూడా నష్టం లేకుండా ముఖ్యమంత్రి ఆశించినట్టుగా క్షేత్రస్థాయిలో అమలు చేసి ప్రాణ నష్టం లేకుండా చూడడం అభినందనీయమన్నారు. మరీ ముఖ్యంగా రాయల చెరువు కు గండిపడటంతో 9 అడుగుల నీళ్లు రావడం నిజంగా చాలా ఆశ్చర్యకరమైన విషయం అని ఇలాంటి సందర్భాల్లో కూడా అక్కడ ఉన్నటువంటి ఎస్సై కావచ్చు అతని కింద ఉన్నటువంటి కానిస్టేబుల్స్ ఇంకా పిఎస్ఐ అందరూ కూడా స్పాంటేనియస్ గా స్పందించి సైరన్లు వేసి అందరిని కూడా సురక్షితంగా తరలించినందుకు వాళ్ళందరినీ కూడా అభినందించాలన్నారు. అలాగే రెవెన్యూ సిబ్బంది కూడా సకాలంలో అక్కడికి వెళ్లి ఎలాగైతే మంతా తుఫానులో అందరిని ఆదుకున్నారో రాయల చెరువు సంఘటనలో కూడా భాగమై అక్కడున్న వారిని రక్షించడం అభినందించదగ్గ విషయం అన్నారు. వారు రీ లొకేషన్ కోరుకుంటున్నారని కలెక్టర్ తమ దృష్టికి తెచ్చారని అది ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి భవిష్యత్తులో అలాంటివి జరగకుండా ఉండటానికి కావలసినటువంటి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ముఖ్యమంత్రి హెల్తి వెల్తి ఎన్విరాన్మెంట్ ఉండాలని ఎకో సిస్టం ఉండాలని ఉద్దేశంతో గత సంవత్సరం సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణ చేపట్టడం జరిగిందన్నారు. ఇదే తరహా రాష్ట్రవ్యాప్తంగా చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మరిన్ని కార్యక్రమాలు తిరుపతిలో చేపట్టాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని అందులో భాగంగానే పర్యాటకులను ఆకట్టుకునే విధంగా నదులు చెరువులు సుందరీకరణ చేపట్టి వారు రెండు మూడు రోజులు పర్యటించడానికి వీలుగా వసతి సౌకర్యం కల్పించాలని ఆలోచన దృక్పథంలో ఉన్నారని అన్నారు. తిరుపతిలో రెవెన్యూ పరిశ్రమల ద్వారా 40 శాతం వస్తే పర్యాటకం ద్వారా 60% వస్తోందని 40% రెవెన్యూని బలపరుస్తూ పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి పరచాల్సి ఉందని అన్నారు. రెవిన్యూ సమస్యలైన మఠం భూములు, దేవాలయ భూములు ఉన్నాయో వీటిపై రెవెన్యూ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు సమక్షంలో సమావేశాలు నిర్వహించి న్యాయపరమైన సలహాలను తీసుకుని ముందుకెళ్తామన్నారు. తిరుపతి జిల్లాలో అటవీ భూముల్లో బౌండరీస్ డిస్ప్యూట్స్ చాలా ఉన్నాయని అక్కడ పేదవాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారని పేదవాడి హక్కులు కూడా కాపాడే దిశలో తప్పకుండా ముందుకు వెళ్తామని తెలిపారు. మరి ముఖ్యంగా లా అండ్ ఆర్డర్ సమస్య లో మేజర్ గా ఉన్నటువంటి సమస్య గంజాయి కాబట్టి ఎస్పీ అద్భుతంగా ఈ సమస్యపై ఉక్కు పాదం మోపారని, ఎక్కడ కూడా యువత చెడుత్రోవ పట్టకూడదనే ఉద్దేశంతో గంజాయి తరలింపులపై దృష్టి పెట్టి అట్టివారిపై కఠినతరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రౌడీయిజం అనేది లేకుండా రౌడీయిజం ఉండకూడదు అనే లక్ష్యంతో పోలీసు వారు కూడా అద్భుతంగా పనిచేస్తున్నారని అన్నారు. హంద్రీనీవా నుంచి కళ్యాణి డాం కి ఎలాగైతే 126 కోట్ల రూపాయలతో దానిద్వారా రాబోయే రోజుల్లో చుట్టుపక్కల చెరువులు కూడా తద్వారా తిరుపతి చుట్టుపక్కల నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే ఎప్పటినుంచో ఉన్నటువంటి శెట్టిపల్లి సమస్య ను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కారం అయ్యే విధంగా కలెక్టరు కమిషనర్, తుడా చైర్మన్ పక్క ప్రణాళికతో ముందుకు వచ్చి అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని, అలాగే శెట్టిపల్లిని ఒక మోడల్ టౌన్షిప్ గా అభివృద్ధి చేస్తామన్నారు. తిరుపతి పట్టణవాసులు రైల్వే జోన్ కావాలని అడుగుతున్నారని దీనిపై ముఖ్యమంత్రి ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సంవత్సరంలో మన రాష్ట్రానికి సుమారు 6000 కోట్లతో ఘనమైనటువంటి రైల్వే ప్రాజెక్టు రావడం చాలా హర్షనీయమన్నారు. రైతులు కూడా ఎక్కడా బాధపడకుండా యూరియా కూడా సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక రైతుకి ఎకరాకు మూడు బస్తాలు అందేటట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందన్నారు. గూడూరు నియోజకవర్గం నెల్లూరులో కలపాలని గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు కోరారని భౌగోళికంగా గూడూరు నెల్లూరు దగ్గర ఉన్నప్పటికీ కూడా వివిధ కారణాల రీత్యా గూడూరుని తిరుపతిలో కలపడానికి కారణాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, దుగ్గరాజపట్నం పోర్టు అభివృద్ధి దిశగా ఉంది కనుక రానున్న రోజుల్లో తిరుపతి మరింత అభివృద్ధి చెందడానికి ఇది కీలకం కానుందని అన్నారు. ఐదు మండలాలకు సంబంధించి గూడూరుకు నేషనల్ కనెక్టివిటీ ఉన్నదని అన్నారు. దీనిపై ఇంకా అబ్జెక్షన్స్ ఉంటే పెట్టుకోవచ్చని అది ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్. ఎల్. సిలు బల్లి కళ్యాణ చక్రవర్తి, సిపాయి సుబ్రమ్మణ్యం, చంద్రగిరి, సూళ్లూరుపేట, తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, గూడూరు ఎమ్మెల్యేలు పులిపర్తి నాని అరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్ రెడ్డి, నెలవల విజయశ్రీ, కోనేటి ఆదిమూలం, రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్, డి సి సి చైర్మన్ రాజశేఖరరెడ్డి, వన్నియకుల క్షత్రియ కోఆపరేటివ్ చైర్మన్ రాజన్, డిసి ఎమ్ సి చైర్మన్ నాగేశ్వరావు, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీహరి రావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ బెస్త కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్ బొమ్మన, ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మునిసిపల్ కమీషనర్ ఎన్ మౌర్య, ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, జిల్లా అటవీ శాఖ అధికారి సాయి బాబా, జిల్లా రెవెన్యూ అధికారి జి నర్సింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట,ఆర్డీవోలు రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజమాండ్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి విక్రమ్ కుమార్ రెడ్డి, డీపీ ఓ సుశీలా దేవి, డ్వామా పిడి శ్రీనివాసరావు, సి పి ఓ వెంకటేష్, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి ఈ ఓ, కుమార్, ప్రసాద్ రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఎక్సైజ్ నాగమల్లేశ్వర రావు, ల్యాండ్ అండ్ సర్వే శాఖ అధికారి, అరుణ్ కుమార్, ఆర్ టి ఓ మురళి మోహన్, ఆర్ అండ్ బి ఎస్ ఇ రాజా నాయక్ విద్యుత్ శాఖ, సివిల్ సప్లై, డి ఎల్ డి ఓ, సంక్షేమ శాఖ అధికారులు, మునిసిపల్ అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారి, గృహనిర్మాణ శాఖ, పశు సంవర్ధక శాఖ, రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ అధికారి, వ్యవసాయశాఖ అధికారి, టూరిజం, జిల్లా అధికారులు. తదితరులు పాల్గొన్నారు.






# ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడిన పోలీసులు

## - పోలీసుల శ్రమ-సేవాభావంతో 22 మంది భక్తులు కాపాడిన వైనం
## - ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం ముసలిపేడు గ్రామంలోని బతినయ్య కొండ ఆలయానికి సోమవారం వెళ్లిన శ్రీకాళహస్తి ఎన్టీఆర్ నగర్‌కు చెందిన 22 మంది భక్తులు ఆలయంలోనే రాత్రి బస చేశారు. మంగళవారం ఉదయం తిరుగు ప్రయాణంలో స్వర్ణముఖి నది ఉప్పొంగి ప్రవహించడంతో వారు నదిమధ్యలో చిక్కుకుపోయారు. సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., ఆదేశాల మేరకు పోలీసులు ఆలస్యం చేయకుండా జెసిబిలు, ట్రాక్టర్లు, రెవెన్యూ%-%పంచాయతీరాజ్ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది, మెడికల్ టీంలతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు.పోలీసులు ప్రమాదాన్ని లెక్కచేయకుండా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి చిక్కుకుపోయిన 22 మందిని సురక్షితంగా బయటకు తీసి కాపాడారు. రక్షణ అనంతరం వారందరినీ ముసలిపేడు ప్రభుత్వ పాఠశాలలో తాత్కాలిక పునరావాసం కల్పించి పర్యవేక్షణలో ఉంచారు. అందరూ పూర్తిగా క్షేమంగానే ఉన్నారు. జిల్లా ఎస్పీ ప్రజలకు సందేశం ఇస్తూ ప్రజల ప్రాణరక్షణలో పోలీసులు ఎప్పుడు ముందుంటారని ప్రమాద పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండి తక్షణమే పోలీసులను సంప్రదించాలని ముఖ్యంగా వాతావరణం అనుకూలించినప్పుడు ప్రయాణాలను కూడా దాటవేసుకోవాలని ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కువ రిస్క్ తీసుకోకూడదని కోరారు. ఎస్‌డిపిఓ రేణిగుంట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐ లు ఇమామ్, వెంకటలక్ష్మి, సిబ్బంది ఈ రిస్క్యూ ఆపరేషన్లు పాల్గొన్నారు









## ఈ నెలలో స్థానిక ఆలయాలలో విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:**

శ్రీ కపిలేశ్వరాలయంలో విశేష ఉత్సవాల వివరాలు.....

డిసెంబర్ 03న కృతిక దీపోత్సవం, డిసెంబరు 16న ధనుర్మాసం ప్రారంభం, డిసెంబర్ 18న మాస శివరాత్రి , డిసెంబరు 29 నుండి జనవరి 02 వరకు తెప్పోత్సవాలు, అమరావతి, వేంకటపాలెం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష ఉత్సవాలు, డిసెంబర్ 16 నుండి జనవరి 15వ తేదీ వరకు ధనుర్మాసం సందర్భంగా వైఖానస ఆగమ సాంప్రదాయం ప్రకారం ఉత్సవర్లకు ప్రత్యేక పూజలు, ప్రతి రోజు ఉదయం 05 గం.ల నుండి 06.30 గం.ల వరకు తిరుప్పావై సేవ, స్వామి వారికి ప్రత్యేక అర్చన, నివేదన

- డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ద్వార దర్శనం
- డిసెంబర్ 31న వైకుంఠ ద్వాదశి, తిరు మాడ వీధి ఉత్సవం, తిరుచ్చి వాహనంపై ఊరేగింపు

దేవుని కడప లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం ....

- డిసెంబర్ 08న పునర్వసు నక్షత్రం సందర్భంగా తిరుమంజనం, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారికి గ్రామోత్సవం
- డిసెంబర్ 12న పుబ్బ నక్షత్రం సందర్భంగా ఆండాళ్ అమ్మవారికి స్నపనం, గ్రామోత్సవం
- డిసెంబర్ 13న ఉత్తర నక్షత్రం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి స్నపనం, ప్రాకారోత్సవం- డిసెంబర్ 16న ధనర్మాసం ఆరంభం- డిసెంబర్ 19 - 29వ తేదీ వరకు అద్యయనోత్సవాలు, పగళుపత్తు ఉత్సవం- డిసెంబర్ 23న శ్రవణా నక్షత్రం సందర్భంగా స్నపనం. కళ్యాణోత్సవం, సాయంత్రం గ్రామోత్సవం, డిసెంబర్ 30 నుండి జనవరి 08 వరకు రాపత్తు ఉత్సవములు - డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారికి ఉత్తర ద్వార దర్శనం, స్వామి వారు గరుడ వాహనంపై ఊరేగింపు , కడప ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో విశేష ఉత్సవాలు. డిసెంబర్ 04న పౌర్ణమి సందర్భంగా ఉ. 9.30 గం.లకు శ్రీ సీతారాముల కల్యాణం, డిసెంబర్ 19 నుండి జనవరి 08 వరకు అధ్యయనోత్సవాలు, - డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 05 గం.ల నుండి ఉత్తర గోపురం నుండి భక్తులకు ప్రవేశం, గరుడ వాహన సేవ

## బత్తినయ్యకోనలో చిక్కుకున్న భక్తులను సురక్షితంగా వారి కుటుంబాలకు చేర్చాలి

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం ముసలిపేడు బత్తినయ్యకోన భక్తకంటేశ్వర స్వామి ఆలయంనకు సోమవారం నాడు వెళ్లిన భక్తులు మంగళవారం నాడు తిరిగి రావడానికి మధ్యలో వరద ప్రవాహం ఎక్కువ అవడం వల్ల అక్కడే చిక్కుకున్నారు వారికి సరైన దారి తెలియక అడవులలో అల్లాడుతున్నారు వారిని సురక్షితంగా వారి కుటుంబాలకు చేర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిపిఐ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ జోక్యం చేసుకొని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి వారిని సురక్షితంగా చేర్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య ఒక ప్రకటనలో కోరారు. 15 మంది భక్తులు అందులో ఉన్నారని సమాచారం వారికి యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు అందుకోవాలని కోరారు.

## ప్లానింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తుడా కార్యాలయంలో మంగళవారం తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా ప్లానింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్ ఆర్ ఎస్, బి పి ఎస్ ల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, తుడా అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని తెలిపారు.తుడా పరిధిలోని అన్ని నియోజక వర్గాలలో, మున్సిపాలిటీలలో ఎల్ఆర్ఎస్, బిపిఎస్ స్కీమ్ లో ఎదుర్కొంటున్న సమస్యలపైన ఉన్న అపోహలను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ దేవి కుమారి, ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.







## సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

**కుప్పం,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని టి.సదుమూరు పంచాయితీ యానాది కాలనీలో నూతన సీసీరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, భూమిపూజ టీడీపీ నాయకులు భూమిపూజ చేశారు.దశాబ్దాలుగా అధ్వానంగా ఉన్న ఈ రోడ్డును బాగుచేయాలని గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు, స్థానికులు, పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని.. స్థానికులు తెలిపారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత సీసీరోడ్డు నిర్మాణానికి రూ. 19.80 నిధులు కేటాయించి పనులు ప్రారంభించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి. ఎస్. మునిరత్నం, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ్, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, కడ నెంబర్ రామచంద్రన్, స్థానిక ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి..

## ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ పశు సంపద అభివృద్ధి మిషన్ అమలు స్థితిగతులు, తిరుపతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న ప్రయోజనాలపై లోక్‌సభలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సమాధానం ఇచ్చారు. ఇప్పటి వరకు ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం రూ.113.06 కోట్ల నిధులు కేటాయించగా, అందులో రూ.53.53 కోట్ల నిధులు రాష్ట్రానికి విడుదలైనట్లు ఆయన తెలిపారు. తిరుపతి జిల్లాకు ప్రత్యేకంగా రూ.5.27 కోట్ల నిధులు కేటాయించబడినట్లు సమాధానంలో పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో పథకం అమలు వివరాలను వెల్లడిస్తూ జిల్లాలో 15,553 పశువులకు బీమా చేసి రూ.2.89 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అలాగే రైతులకు 1,463 పశుగ్రాసం మిని కిట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పశుసంవర్ధక రంగంలో స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి అందించే కార్యక్రమంలో భాగంగా 62 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. మొత్తంగా తిరుపతి జిల్లాలో రూ.5.89 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని మంత్రి వివరించారు. ఈ సమాధానం పై ఎంపీ గురుమూర్తి స్పందిస్తూ ఈ పథకాన్ని మళ్ళీ పునరుద్ధరిస్తూ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి సబ్ ప్లాన్ నిధుల నుండి కాకుండా ఈ పథకంలోనే ప్రత్యేకంగా నిర్దిష్ట నిధులు కేటాయించే విధానాన్ని ప్రవేశపెడితే అనేక మంది పాడి రైతులకు ప్రత్యక్ష లాభం చేకూరుతుందని ఎంపీ గురుమూర్తి కేంద్ర మంత్రికి లేఖ రాశారు. ఎస్సీ, ఎస్టీ రైతులు పశు సంపద రంగంలో ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో పెట్టుకుని కేంద్రం ప్రత్యేక జోక్యం చేసుకోవాలని ఆ లేఖలో కోరారు. పథకం అమలు నిలిచిపోవడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎంపీ లేఖలో వివరించారు. ముఖ్యంగా పశు పోషణపై ఆధారపడిన ఎస్సీ, ఎస్టీ, సన్నకారు రైతులు, మహిళలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం నిలిచిపోవడంతో రైతులు తమ పశువులకు బీమా చేసుకోలేకున్నారని, తత్ఫలితంగా ప్రకృతి వైపరీత్యాలు, వ్యాధుల వలన చనిపోయిన పశువుల స్థానంలో, కొత్తవి కొనుగోలు చేయలేక రైతులు నష్టపోతున్నారని ఎంపీ పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో పథకం అమలును వేగవంతం చేసి, రైతులకు సత్వర ప్రయోజనాలు అందేలా చూడాలని ఎంపీ కోరారు.

### నిరుపేద కుటుంబానికి యల్లంపాటి కోటేశ్వర బాబు

# నిత్యావసర సరుకులు వితరణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం భర్తను కోల్పోయి ఇద్దరు చిన్నపిల్లలతో ఆమె విలపిస్తోంది. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఆ కుటుంబానిది. ఈ పరిస్థితుల్లో ఇంటి పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలోనున్న ఆ కుటుంబానికి ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఎపీడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ప్రముఖ సంఘం జిల్లాసేవకులు డాక్టర్ యల్లంపల్లి కోటేశ్వరబాబు అపన్నహస్తం అందించి ఆపద్బాంధవుడిగా నిలిచారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో బైపాస్ రోడ్డుకు సమీపంలో లంకమిట్ట ఎస్టీ కాలనీలో శివయ్యది నిరుపేద కుటుంబం. కూలీ పనుల చేస్తూ జీవనం సాగిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో శివయ్య అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మరణించారు. దీంతో భార్య మునెమ్మ తన ఇద్దరి పిల్లలతో కలిసి దిక్కుతోచని స్థితిలో విలపిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న కోటేశ్వరబాబు సాయం చేయడానికి ముందుకొచ్చారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి నెల రోజులకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు మంగళవారం వితరణగా అందించారు. ఆ ఇద్దరి పిల్లలతోపాటు ఆమెకు కొత్త బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. పిల్లలకు చదువుకు తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి వితంతు ఫించను వచ్చేలా చేస్తానని భరోసా కల్పించారు. నిరుపేద కుటుంబానికి చేయూతను అందించడంలో మానవత్వం చూపిన కోటేశ్వరబాబుకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బండి కన్నయ్య, శైలజ, గంగయ్య, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మత్యంలో శిలువ జండా ఆవిష్కరణ



**తవణంపల్లె.** తవణంపల్లె మండల పరిధిలోని ఎగువ మత్యం గ్రామంలో సి .ఎస్. ఐ చర్చిలో పాస్టర్ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో సిలువ జెండా ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 12 గంటలు వరకు సిలువ జండా ముటుకూరు గొల్లపల్లి పై పల్లి నడుమత్యం తదితర గ్రామాల్లో పుర వీధుల గుండా ఊరేగింపు భజనలు సాంస్కృతిక కార్యక్రమాల్లో ద్వారా సి. ఎస్. ఐ చర్చి కు చేరుకున్నారు పాస్టర్ శ్యాం ప్రసాద్ కార్యక్రమంలో సిలువ జెండా ఆవిష్కరణ గూర్చి క్రైస్తవ భక్తులకు వివరించారు ఏసుప్రభు జననం ముందుగా ఈ యొక్క సిలువ జెండా ఎగురవేయడం క్రైస్తవ ఏసుప్రభు జన్మించడానికి ఆనవాయితీగా సిలువ జెండా ఆవిష్కరించడం జరుగుతుందని ప్రసంగములు తెలిపారు క్రైస్తవ భక్తులు ఎక్కువమంది భక్తులు మృక్కుబడులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు స్టీఫెన్ రాజ్ సురేష్ రవీంద్ర బాబు అరగొండ పాస్టేట్ సెక్రటరీ లూయిస్ కోశాధికారి రామ్మూర్తి ఉపదేశకులు సంతోష్ టి ప్రకాష్ రమేష్ జ్ఞాన శేఖర్ పాల్ దొరుస్వామి క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## దిత్వా తుఫాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. చైర్మన్ దబ్బల ..



**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్**

వాతావరణ శాఖ అధికారుల ఆదేశాల మేరకు దిత్వా తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లాలో భారీ వర్షాలు ఈదుర గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది ని దీని ప్రభావం మరో 2 రోజులు పాటు ఉంటుంది ని దీంతో సూళ్లూరుపేట పురపాలక సంఘంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూళ్లూరుపేట పురపాలక సంఘం చైర్మన్ రబ్బల శ్రీ మంత్ రెడ్డి, కోరారు. పురపాలక సంఘంలో ఉన్న ప్రజలకు అందుబాటు లో ఉంటూ పుర పాలక సంఘం లో ఉన్న లో తట్టు ప్రాంతాలలో ఎక్కడ నీరు నిల్వ లేకుండ పురపాలక అధికారులు, సిబ్బంది తగు చర్యలు కూడ చేప ట్టడం జరిగిందని తెలిపారు,ఈ యొక్క తుఫాన్ ప్రభావం . రెండు రోజుల పాటు ఉంటుందని దీంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ ప్రజలను కోరారు.

### ఎస్ఆర్ పురం మండలం డిప్యూటీ ఎంపీడీవోగా మురళి బాధ్యతలు



**ఎస్ఆర్‌పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండల అభివృద్ధికి సహకరిస్తానని గ్రామ సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో మురళి అన్నారు. మంగళవారం ఎస్ఆర్ పురం మండలం కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో గా మురళి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి సీనియర్ సహాయకులుగా పనిచేస్తూ ప్రమోషన్ మీద ఎస్ఆర్ పురం మండలం గ్రామ సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. మండలంలోని నాయకులు అధికారులను సమన్వయం చేసుకొని మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆయనకు పలువురు నాయకులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్షేమం-అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

### -కురుగొండ లో పండుగలా సాగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు
### -లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ధారా అంకయ్య



**ఓజిలి ,మేజర్ న్యూస్** ప్రజల కోసం అనుక్షణం పరితపించే ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడని కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు.కురుగొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల లబ్ధిదారులకు డాక్టర్ అంకయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్లు పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. కుంభవృష్టిగా కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయక వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు , మంత్రి నారా లోకేష్ కుమనస్ఫూర్తిగా ధన్యవాదా లు తెలుపుతున్నట్లు డాక్టర్ దార అంకయ్య వెల్లడించారు. వర్షంలోనూ ప్రభుత్వ అధికార యంత్రాంగం పింఛన్లు పంపిణీ చేయడం, లబ్ధిదారులతో మాట్లాడడం అందరినీ ఆకర్షించిందన్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ధారా అంకయ్య మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చంద్రబాబునాయుడు నేరుగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి పింఛన్లు అందించడం హర్షణీయం.. అభినందనీయమన్నారు.పెరిగిన సామాజిక భద్రతా పింఛన్లతో సమాజంలోని అవ్వాతాతలు, ప్రత్యేక ప్రతిభావంతులు, వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి మరింత ఆసరా దొరుకుతుందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ పెద్దన్నలా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచిన పింఛన్ల పెంపు కోట్లాది మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులు గోపి స్వామి ఇంట్లో మళ్లీ చోరీ



**పలమనేరు మేజర్ న్యూస్** చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలోని రాధా బంగ్లా ఏరియాలో పలమనేరు పాతపేట శ్రీ కనకదుర్గమ్మ గుడి అర్చకులు గోపి స్వామి నిర్మిస్తున్న నూతన గృహంలోమళ్లీ కరెంటు వైర్లు చోరీకి గురయ్యాయి. గత మార్చి నెల లో ఒకసారి ఇలాగే వైర్లు చోరీ జరిగితే, అదే వీధిలో గల నిందితులు సాయి, సంజయ్, గణేష్ ల నుంచి పోలీసులు వైర్లను రికవరీ చేశారు. ఇప్పుడు దాదాపుగా రూ.1.20 లక్షల విలువచేసే ఎలక్ట్రిక్ వైర్లు, సామాన్లు దుండగులు దొంగిలించారని బాధితుడు తెలిపారు.పోలీసులు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మధ్యన రాధా బంగ్లా ఏరియాలో ఎక్కువగా చోరీ కేసులు నమోదు కావడంతో స్థానికులు భయం గుప్పెట్లో బతుకుతున్నారు. పోలీసులు ఈ ఏరియాపై ప్రత్యేక మెగా పెట్టాలని కోరుతున్నారు.

# పిఇఎస్ ఆసుపత్రిలో కొత్త వైద్య సదుపాయాలు ప్రారంభం



కుప్పం, మేజర్ న్యూస్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో కుప్పం పట్టణంలోని పి ఇ ఎస్ ఆసుపత్రిలో ఆధార్ కేంద్రం, సంజీవని కేంద్రం, చిన్నపిల్లల అభివృద్ధి, మానసిక ఎదుగుదల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పి ఇ ఎస్ విద్యా సంస్థల చైర్మన్ ప్రొఫెసర్ జవహర్ దొరస్వామి తెలిపారు. ప్రభుత్వ అనుమతితో ఈ కేంద్రాలను ప్రారంభించడం ద్వారా ప్రజలకు అనేక రకాల వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ప్రభుత్వ ఆసుపత్రి ఉపాధ్యక్షురాల భాగ్యలక్ష్మి త్రిలోక్ హాజరై కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జవహర్ దొరస్వామి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా సహకరిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా వైద్య కవరేజీ పొందేందుకు చాలామంది రోగులకు ఆధార్ ఆధారిత ధృవీకరణ అవసరం అవుతుందని, ఆధార్ కు ఫోన్ నంబరు అనుసంధానం లేకపోవడం, నవజాత శిశువులకు నమోదు సమస్యలు, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా నమోదు లేకపోవడం వంటి ఇబ్బందులను ఇకపై ఆసుపత్రిలోనే పరిష్కరించుకునే విధంగా ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే సంజీవని కేంద్రం ద్వారా రిఫర్ చేయబడిన రోగులకు సమానత్వంతో కూడిన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు సులభంగా అందుతాయని చెప్పారు. చిన్నపిల్లల అభివృద్ధి మరియు మానసిక ఎదుగుదల కోసం ఏర్పాటు చేసిన కేంద్రంలో నర సమస్యలు, మానసిక సమస్యలు, మాటల లోపాలకు చికిత్స, వినికిడి పరీక్షలు, కుటుంబ పరామర్శ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో పి ఇ ఎస్ ఆసుపత్రి ఉండటం ప్రజలకు ఎంతో వరమని అన్నారు. పెద్ద పట్టణాల్లో లభించే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అతి తక్కువ ఖర్చుతో ఇక్కడే అందుతున్నాయని, ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగానే మెరుగైన వైద్యం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఇ ఎస్ విద్యా సంస్థల ప్రధాన కార్యనిర్వహణ అధికారి అజయ్ కుమార్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సురేష్ కృష్ణమూర్తి, అసోసియేట్ మెడికల్ డైరెక్టర్లు డాక్టర్ రూపా సురేష్, డాక్టర్ భరత్ సురేష్, డీన్, ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ ఆర్ కృష్ణరావ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ర్యాలి సుబ్బారావు, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ నాగ కిరణ్, డాక్టర్ మోహన రూప, చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ రాజేంద్ర నాయుడు తదితర విభాగాధిపతులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డి ఆర్గనైజేషన్ ద్వారా పేదలకు సంక్షేమ కార్యక్రమాలు



శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ , హైదరాబాద్ నోవటెల్ హోటల్ లో ఆలిండియా రెడ్డి ఆర్గనైజేషన్ కాన్ఫరెన్స్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్డి ఆర్గనైజేషన్ ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలు చేయాలని నిర్ణయించారు. కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఆలిండియా రెడ్డి ఆర్గనైజేషన్ సమావేశాలు దేశ వ్యాప్తంగా కాకుండా అంతర్జాతీయ వ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి సంవత్సరం ఆలిండియా రెడ్డి ఆర్గనైజేషన్ సమావేశాలను ఏదో ఒక రాష్ట్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రెడ్డి కుటుంబ సభ్యులలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు, ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి రెడ్డి అసోసియేషన్ నేతలు మునిరెడ్డి, మహేంద్ర నాగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా కార్యకర్త మృతికి నివాళి

చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : చిత్తూరు నగర పాలక పరిధిలో చిన్నమ్మగుడి కి చెందిన తెదేపా కార్యకర్త వినోద్ మృతి పట్ల ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే తండ్రి, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు వినోద్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మట్టి ఖర్చులకు ఎమ్మెల్యే తరఫున రూ.30వేలు ఆర్థిక సాయం అందించారు. పార్టీ తరఫున అన్నివిధాలుగా ఆదుకుంటామని, అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టిపాటి ఓబుల్ రెడ్డి
## శత జయంతి వేడుకలు

తడ మేజర్ న్యూస్: మండల కేంద్రం లో మొట్ట మొదటి పరిశ్రమను స్థాపించి ఎంతో మంది కి ఉపాధికల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించిన మహోన్నత వ్యక్తిగా అందరి మనస్సులో నిలిచి ఉన్న స్వర్గీయ పొట్టిపాటి ఓబుల్ రెడ్డి శతజయంతి వేడుకలను మంగళవారం నిప్పో పరిశ్రమలో ఘనంగా నిర్వహించారు, నిప్పో పరిశ్రమను స్థాపించి ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపిన పొట్టిపాటి ఓబుల్ రెడ్డి జయంతి సందర్భముగా నిప్పో పరిశ్రమ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా కార్మికుల కుటుంబాల నడుమ సంబరాలు చేసుకున్నారు, ముందుగా పరిశ్రమ ఆవరణం లోని పొట్టిపాటి ఓబుల్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి సమర్పించారు, అనంతరం జరిగిన సమావేశం లో అందరు కలిసి కేకు కట్ చేసి అందరికి పంచి పెట్టారు, అనంతరం పొట్టిపాటి ఓబుల్ రెడ్డి పేరుతో ఉన్న పోస్టల్ స్టాంపును ప్రదర్శించారు, అనంతరం కార్మికులకు బహుమతి ప్రదానం చేశారు, ఈ సందర్భముగా చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు అందరి దృష్టిని ఆకర్షించాయి,ఈ కార్యక్రమం లో నిప్పో చీఫ్ క్వాలిటీ, ఆపరేషన్ ఆఫీసర్ బి ఎల్ ఎన్ ప్రసాద్ తో పాటు పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి నాయకుడిని పరామర్శించిన
## వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు స్కైలా రెడ్డి

ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్ : ఎస్ఆర్ పురం మండలం 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవిందరెడ్డి అనారోగ్యానికి గురయ్యారు. సమాచారం అందుకున్న వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు స్కైలా రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సామ్రాజ్ గోవింద్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం వివరాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతి నాయకుడు కార్యకర్తకు అండగా ఉంటుందని, ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని గోవింద్ రెడ్డికి భరోసా కల్పించారు. అనంతరం ఆరోగ్యం మెరుగుపడేందుకు పండ్లు అందించారు. వారి వెంట జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి శేషాద్రి, సీనియర్ నాయకుడు లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు.



## మూడు రూములకు వేలం పాట



పలమనేరు మేజర్ న్యూస్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం సంబంధించి సర్వేనెంబర్ 467 లో 16 సెంట్లు ఖాళీ స్థలమునకు 11 సంవత్సరంలకు, రెండు సెంట్లు గల మూడు షాపు రూములకు మూడు సంవత్సర ములకు బహిరంగబలం నిర్వ హించగా సంవత్సరం ఒకటికి ఎనిమిది లక్షల 81 వేల రూపాయలు ఆదాయం వచ్చినది. సదరు బహిరంగ వేలం పి గురు ప్రసాద్ ఉప కమిషనర్ దేవాదాయశాఖ కర్నూలువారి పర్యవేక్షణలో కే చిట్టెమ్మ సహాయ కమిషనర్ దేవాదాయశాఖ చిత్తూరు వారు, పి శశి కుమార్ తనిఖీదారు దేవాదాయ శాఖ మదనపల్లి డివిజన్ దేవస్థాన కార్యనిర్వాహణా ధికారి కే కమలాకర్ దేవస్థాన పాలక మండలి చైర్మన్ ఆర్ మురళి కృష్ణ, కమిటీ సభ్యులు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది. ఈ టెండర్ నందు డిపాజిట్ చెల్లించిన వారు వేలంపాటలో పాడి రూములను పొందగలరు. హెచ్చు పాట పాడిన వారికి అధికారుల సమక్షంలో రూముకు సంబంధించిన విధివిధానాలు భూమికి సంబంధించిన విధివిధానాలు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో వేలంపాటలో పాడడానికి వచ్చిన వ్యక్తులు స్వామివారి భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.